www.prajadarbar.net

ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814,
9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 187 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Wednesday,October,28, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00



రాహుల్ గాంధీ పోస్టులో
'సత్యం శివం సుందరం'
ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు విచారణ..

– ఎస్ఐఆర్ విచారణకు ముందు రాహుల్ గాంధీ శివుడి చిహ్నంతో పోస్ట్
– 'సత్యం శివం సుందరం' అనే పదాలను జోడించిన కాంగ్రెస్ అగ్రనేత
– ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల అభ్యంతరాలు
– అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదముందని పిటిషనర్ల ఆరోపణ
– ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయ సమీక్ష కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్
ఎస్ఐఆర్ నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకున్నామని ఎన్నికల సంఘం వాదన

న్యూఢిల్లీ,అక్టోబర్,27:

ఓవైపు ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పోరు.. మరోవైపు సుప్రీంకోర్టులో కీలక విచారణ. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ చర్చనీయాంశమైంది. 'సత్యం శివం సుందరం' అనే పదాలతో పాటు శివుడికి సంబంధించిన చిహ్నాన్ని ఆయన పంచుకున్నారు. ఎస్ఐఆర్‌పై పిటిషన్ల విచారణకు ముందు ఈ పోస్ట్ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎస్ఐఆర్‌పై వివాదం ఏంటి?

ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు కొనసాగించడం, అనర్హుల పేర్లను తొలగించడం కోసం చేపట్టే ప్రక్రియే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్). ఈ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయ సమీక్ష జరపాలని కోరుతూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ ఆరోపణలు ఇంకా న్యాయస్థానంలో విచారణలోనే ఉన్నాయి.

ఎన్నికల సంఘం ఏం చెప్పింది?

ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలన్నీ ఎన్నికల సంఘం ఏకగ్రీవంగానే తీసుకుందని కమిషన్ సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో తెలిపింది. మరోవైపు, ఈ నిర్ణయాలపై తమ అభ్యంతరాలను పరిశీలించాలని పిటిషనర్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణపై ఆసక్తి నెలకొంది.

ప్రజా ప్రయోజన ప్రచారానికి.
డబ్బు తీసుకుంటారా..?



- బాలీవుడ్ సెలబ్రిటీలకు బాంబే హైకోర్టు చురకలు
- ప్రజా ప్రచారాలకు సెలబ్రిటీలకు డబ్బివ్వడంపై హైకోర్టు ఆగ్రహం
- సామాజిక బాధ్యతగా ఉచితంగా ప్రచారం చేయాలని సూచన
- భారీ ఫీజులతో ప్రజాధనం వృథా చేయవద్దని స్పష్టం
- చెల్లింపులు ఆశించని మరాఠీ నటులను ఆశ్రయించాలని సలహా

ముంబయి,అక్టోబర్,27:

ప్రజా ప్రయోజన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బాలీవుడ్ ప్రముఖులు భారీ మొత్తంలో పారితోషికం డిమాండ్ చేయడంపై బాంబే హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సామాజిక బాధ్యతగా భావించి ఇటువంటి ప్రచార కార్యక్రమాల్లో ఉచితంగా పాల్గొనాలని, లేనిపక్షంలో వారిని సంప్రదించాల్సిన అవసరమే లేదని న్యాయస్థానం ఘాటుగా వ్యాఖ్యానించింది. ముంబైలో వాయు, ధ్వని కాలుష్యంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా ధర్మాసనం ఈవ్యాఖ్యలు చేసింది. "ప్రజలకు మేలు చేకూర్చే కార్యక్రమాలకు సైతం సెలబ్రిటీలు నగదు ఎందుకు డిమాండ్ చేయాలి? ప్రజాధనాన్ని ఇటువంటి పారితోషికాల కోసంవృథా చేయకూడదు" అని కోర్టు స్పష్టం చేసింది. నగరం నుంచి ఎంతో లబ్ధి పొందుతున్న నటీనటులు, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉందని ఈ సందర్భంగా హితవు పలికింది. ఉచితంగా సేవలందించేందుకు ఇష్టపడని బాలీవుడ్ తారల కంటే, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే మరాఠీ నటులను సంప్రదించడం ఉత్తమమని కోర్టు సూచించింది. ముంబై పోలీసుల 'ఉమంగ్' వంటి కార్యక్రమాలకు సమయం కేటాయించే తారలు, ప్రజా సంక్షేమం కోసం ఒక 15 నిమిషాల సమయాన్ని ఉచితంగా కేటాయించలేరా? అనిన్యాయస్థానం నిలదీసింది. కాలుష్యం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అందుకోసం ప్రభుత్వ ఖజానాపై భారం మోపడం సరికాదని ఈ సందర్భంగా అభిప్రాయపడింది.

ఈటల పాదయాత్రకు బ్రేక్..



అనుమతి నిరాకరించిన పోలీసులు
జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు డిమాండ్‌తో యాత్రకు పిలుపు..


హైదరాబాద్,అక్టోబర్,27:

మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయాత్ర జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ ఉదయాన్నే ఏదులాబాద్ చేరుకుని, స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. పోలీసుల చర్యపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు తనకుందని ఆయన స్పష్టం చేశారు.

డిజిటల్ డేటా యాక్ట్‌పై 'సుప్రీం' విచారణ..
కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

న్యూఢిల్లీ,అక్టోబర్,27:

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టంలోని నిబంధనలు పత్రికా స్వేచ్ఛను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, ఈ చట్టం ఇలాగే కొనసాగితే దేశంలో న్యూస్ రూమ్స్ మూతపడే పరిస్థితి వస్తుందని ప్రముఖ మీడియా సంస్థల డిజిటల్ విభాగాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇందులో ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ది హిందూ, ఇండియా టుడే, టైమ్స్ గ్రూప్, జీ, ఎన్డీటీవీ, నెట్‌వర్క్ 18 వంటి 21ప్రముఖ వార్తా సంస్థల డిజిటల్ విభాగాలు సభ్యులుగా ఉన్న ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. డీపీడీపీ చట్టంలోని సెక్షన్లు వివిధ సెక్షన్లతో పాటు డీపీడీపీ రూల్స్, 2025లోని పలు నిబంధనలను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయయూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.



అయితే, పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ మాధవి దివాన్ తన వాదనలు వినిపిస్తూ.. డీపీడీపీ చట్టంలో జర్నలిజం కార్యకలాపాలకు ఎలాంటి ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని తెలిపారు.

వార్తలు అంటేనే ఎప్పటికప్పుడు కొత్తగా ఉండే సమాచారమని అన్నారు. ప్రతి రిపోర్టును పబ్లిష్, టెలికాస్ట్ చేయడానికి ముందు ప్రతిసారీ వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి, సమ్మతి కోరాల్సి వస్తే అసలు ఆ వార్తలు విశ్వసనీయతను కోల్పోతాయని, అది ముందస్తు సెన్సార్‌షిప్‌కే దారితీస్తోందని పేర్కొన్నారు. ఈ కొత్త నిబంధనలతో దేశంలోని ప్రముఖ న్యూస్ రూమ్స్ మూతపడే ప్రమాదంద ఉందని పిటిషనర్ తరఫు లాయర్ ధర్మాసనానికి విన్నవించారు.


గార్డును కొట్టి జైలు నుంచి 17 మంది ఖైదీల పేరార్..
తమిళనాడులో ఘటన

చెన్నై,అక్టోబర్,27:

సెక్యూరిటీ గార్డును కొట్టి 17 మంది ఖైదీలు జైలు నుంచి సినీ ఫక్కీలో పరారయ్యారు. తమిళనాడులోని తేని జిల్లా అండిపట్టి సమీపంలోని తెక్కంపట్టి సబ్ జైలులో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైదీలు తమకు గాయాలైనట్లు నటించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు వారి వద్దకు వెళ్లగా.. ఖైదీలు ఆ గార్డును కొట్టి పరారయ్యారు. ఖైదీలను లింగం, రాజా సింగధర్, కరప్పుసామి, సిలంబరసన్, తిరుపతి,మెంజిసుందరం, శబరి, పోన్ ముత్తు, నిజంత్, కార్తీక్ రాజా, ముగిలన్, సెల్వ, తరుణ్, రాజ్ కుమార్, ప్రవీణ్, ముత్తు ఇళంగో, రాజువిన్‌గా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అలాగే, ఈ ఘటనపై తమిళనాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పారిపోయిన ఖైదీల్లో నలుగురిని ఇప్పటికే పట్టుకుని కస్టడీలోకి తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని చెక్‌పాయింట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. తేనికి పొరుగున ఉన్న జిల్లాల్లో నిఘాను పెంచారు. విలుప్పురం జిల్లాలో తీవ్రంగా నిఘా పెట్టారు. ఖైదీల్లో చాలా మంది విలుప్పురం జిల్లాకు చెందిన వారిగా భావిస్తున్నారు. ఖైదీలు ఎలా తప్పించుకున్నారన్న దానిపై దర్యాప్తు ప్రారంభించామని దిండిగుల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.జయకుమార్ తెలిపారు. భద్రతా లోపం ఏమైనా ఉందా అని అనుమానిస్తున్నామని, దానిపైనా దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఖైదీల పరారీకి బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ శబ్దాలు



హైదరాబాద్,అక్టోబర్,27:

రాజేంద్రనగర్‌లో పలు ప్రాంతాల్లో భారీ శబ్దాలు కలకలం రేపాయి. ఎర్రబోర, ఉప్పరపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్‌లో పేలుడు శబ్దాలు వినిపించాయి. 10 సెకన్ల పాటు భూమి కంపించింది. నాలుగు ప్రాంతాల్లో ఒక్కసారిగా పేలుడు శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. భూకంప మా..? ఇతర పేలుడు పదార్థాల కారణంగా వచ్చిన శబ్దమా? అంటూ స్థానికుల్లో చర్చ జరుగుతోంది.

కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో గాజుల రామారంలోని మెట్‌కానిగూడ పరిసర ప్రాంతాలలో భూమి కంపించిన సంగతి తెలిసిందే. మెట్‌కానిగూడ, హెచ్ఏఎల్, ఓక్షిత్ ఎన్‌క్లేవ్, ఆదర్శనగర్ కాలనీలలో ఒక్కసారిగా భారీ శబ్దంతో భూమి కంపించింది. భూమి కంపించడంతో స్థానిక పాఠశాలలకు యాజ మాన్యాలు సెలవు ప్రకటించాయి.

ఆర్నబ్ తుపాను: ఉప్పాడ తీరంలో
సముద్రం ఉగ్రరూపం..

కాకినాడ ,అక్టోబర్,27:

బంగాళాఖాతంలో ఏర్పడిన 'ఆర్నబ్' తుపాను ప్రభావంతో కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో సముద్రం ఉగ్రరూపం దాల్చింది. రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతూ తీరాన్ని బలంగా తాకుతున్నాయి. ఉప్పాడ తీరానికిసముద్ర కోత అనేది దశాబ్దాలుగా ఉన్న సమస్య.తాజా తుపానుతో ఈ ముప్పు మరింత తీవ్రమైంది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.అలల ధాటికి సముద్ర తీర రక్షణ కోసంఏర్పాటు చేసిన భారీ బండరాళ్లు ఎగసిపడి కాకినాడ–ఉప్పాడ బీచ్ రోడ్డుపై పడ్డాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.



ప్రాపర్టీపై వివాదం.. హోటల్‌లో అయిదుగురి కాల్చివేత..

గౌహతి,అక్టోబర్,27:

అస్సాంలోని గౌహతి లో దారుణం జరిగింది. ఓ హోటల్‌లో అయిదురు కాల్చివేతకు గురయ్యారు. ప్రాపర్టీ ఓనర్, లీజ్‌హోల్డర్ మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్ బిలాస్ ఇన్‌లో రాత్రి 9 గంటలకు కాల్పులు జరిగాయి. అస్సాం పోలీసు ప్రధాన కార్యాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఆరుగురికి బుల్లెట్ గాయాలు కాగా, దాంట్లో అయిదుగురు మృతిచెందినట్లు పోలీసు కమీషనర్ పార్థసారథ మహంత తెలిపారు. నిందితుడిని గణకంట గగోయ్‌గా గుర్తించారు. ప్రాపర్టీ లీజ్‌హోల్డర్ అతను.



ఘటన జరిగిన గంటలోనే అతన్ని పట్టన్ బజార్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. .32 బోర్ లైసెన్స్ పిస్తోల్‌ను వాడారు. దాన్ని సీజ్ చేశారు. కేసులో దర్యాప్తు జరుగుతున్నది. హోటల్ లీజు అగ్రిమెంట్ అంశంలో గొడవ జరిగిందని, ప్రాపర్టీ వివాదం నేపథ్యంలో ఫైరింగ్ జరిగినట్లు మహంత్ తెలిపారు. మృతిచెందిన అయిదుగురు వ్యక్తులు హోటల్ ఓనర్‌కు సంబంధితులే. దాంట్లో నలుగురు ఒకే కుటుంబసభ్యులు. ఏడాది క్రితం గగోయ్ హోటల్‌ను లీజుకు తీసుకున్నాడు.

చిన్న బండ్ల నుంచి పెద్ద మాల్స్ వరకు.. ఆహార భద్రత ప్రశ్నార్థకం

-నోరూరించే వీధి రుచులు.. మాల్స్‌లో మురిగిన పండ్లు.. ప్రజారోగ్యంతో చెలగాటం -కలుషిత నీరు.. కల్తీ రంగులు.. పాడైన పండ్లు.. పదేపదే మరిగించిన నూనెలతో ఆరోగ్యానికి ముప్పు-చిన్న వ్యాపారమైనా.. పెద్ద సంస్థ అయినా చట్టం ముందు సమానమే! నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, జైలు శిక్షలు తప్పవు





అసురక్షిత ఆహారంతో ప్రాణనష్టం జరిగితే కఠిన శిక్షలు

జగిత్యాల , అక్టోబర్ 27, (ప్రజాధర్బార్)

పట్టణాలు, నగరాల్లో వీధి ఆహార కేంద్రాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్, సూపర్‌మార్కెట్ల వరకు ఆహార పదార్థాల విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయి. రోడ్ల పక్కన పానీపూరి, మిర్చి బజ్జీలు, పునుగులు, ఫ్రైడ్ రైస్, నూడుల్స్ వంటి పదార్థాలు ప్రజలను ఆకర్షిస్తుండగా, పెద్ద మాల్స్‌లో తాజా పండ్లు, కూరగాయలు, పండ్ల రసాలు, ఇతర ఆహార పదార్థాల విక్రయాలు పెరుగుతున్నాయి. అయితే కొన్ని ఆహార కేంద్రాల్లో పరిశుభ్రత లోపించడం, కలుషిత నీరు వినియోగించడం, నూనెను పదేపదే వేడి చేయడం, నిల్వ ఉన్న లేదా పాడైన పండ్లను విక్రయించడం వంటి చర్యలు ప్రజారోగ్యానికి ప్రమాదకరమని ప్రముఖ విద్యావేత్త, ఫార్మసీ నిపుణులు ప్రొఫెసర్ డా. విజయకుమార్ హెచ్చరించారు.

మురిగిన పండ్ల విక్రయాలపై నిఘా అవసరం

పెద్ద మాల్స్, సూపర్‌మార్కెట్లు, పండ్ల విక్రయ కేంద్రాల్లో తాజా పండ్ల పేరుతో మురిగిన, కుళ్లిన, బూజు పట్టిన లేదా తినడానికి పనికిరాని పండ్లను విక్రయించడం వినియోగదారుల ఆరోగ్యానికి ప్రమాదకరం. బయటకు ఆకర్షణీయంగా కనిపించే కొన్ని పండ్లు లోపల పాడై ఉండవచ్చు. ముఖ్యంగా కోసి నిల్వ చేసిన పుచ్చకాయ, బొప్పాయి, అనాస, దానిమ్మ వంటి పండ్లను పరిశుభ్రత లేకుండా నిల్వ చేస్తే సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. పాడైన పండ్లతో రసాలు తయారుచేయడం కూడా ప్రమాదకరం. కుళ్లిన భాగాన్ని తొలగించినంత మాత్రాన బూజు పట్టిన మెత్తని పండ్లు సురక్షితమవుతాయని భావించకూడదు. అందువల్ల విక్రేతలు నాణ్యతలేని పండ్లను వెంటనే తొలగించాలని, అధికారులు పండ్ల నిల్వ, విక్రయ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు.

పెద్ద మాల్స్‌కు ప్రత్యేక బాధ్యత

ఆకర్షణీయమైన భవనాలు, శీతలీకరణ సౌకర్యాలు, ఖరీదైన ప్యాకేజింగ్ ఉన్నంత మాత్రాన ఆహారం నాణ్యమైనదని భావించకూడదు. పెద్ద మాల్స్, సూపర్‌మార్కెట్ల నిర్వాహకులు పండ్ల నాణ్యతను ప్రతిరోజూ పరిశీలించాలి. పాడైన వండ్లను మంచి వండ్లతో కలిపి విక్రయించకూడదు. నిల్వ గదుల్లో పరిశుభ్రత, అవసరమైన ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ పాటించాలి. కోసిన వండ్లను సురక్షితంగా శీతలీకరించాలి. గడువు ముగిసిన ప్యాక్ చేసిన ఆహార పదార్థాలను విక్రయించరాదు. పాడైన ఆహారాన్ని పారవేయకుండా తిరిగి విక్రయించే ప్రయత్నాలను అధికారులు అరికట్టాలి.

వీధి ఆహారంలోనూ అప్రమత్తత తప్పనిసరి

చిన్న వీధి ఆహార కేంద్రాల్లో కలుషిత నీరు, అపరిశుభ్రమైన పాత్రలు, ఈగలు వాలిన ఆహారం, ఎక్కువసేపు నిల్వ చేసిన చట్నీలు, పాడైన కూరగాయల వినియోగం వల్ల టైఫాయిడ్, కలరా, విరేచనాలు, వాంతులు వంటి వ్యాధులు వ్యాపించవచ్చు. బజ్జీలు, పునుగుల తయారీలో నూనెను పదేపదే వేడి చేయడం వల్ల హానికరమైన రసాయన మార్పులు సంభవిస్తాయి. వాడిన వంటనూనెలో టోటల్ పోలార్ కాంపౌండ్స్ స్థాయి 25 శాతానికి మించరాదు. అలాగే ఆహారంలో అనుమతి లేని కృత్రిమ రంగులను ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

చిన్న బండి అయినా.. పెద్ద మాల్ అయినా చట్టం ఒక్కటే

భారత ఆహార భద్రతా ప్రమాణాల చట్టం--2006 ప్రకారం ఆహార తయారీ, నిల్వ, రవాణా, పంపిణీ, విక్రయాలు నిర్వహించే సంస్థలు సంబంధిత నిబంధనలను పాటించాల్సిందే. 2026 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన సాధారణ వ్యాపార పరిమితుల ప్రకారం వార్షిక వ్యాపార లావాదేవీలు రూ.1.50 కోట్ల వరకు ఉన్న సంస్థలకు నమోదు, రూ.1.50 కోట్లకు మించి రూ.50 కోట్ల వరకు రాష్ట్ర లైసెన్స్, ఆపై కేంద్ర లైసెన్స్ వర్తిస్తాయి. కొన్ని వ్యాపార వర్గాలకు ప్రత్యేక అర్హత నిబంధనలు కూడా వర్తించవచ్చు. వీధి వ్యాపారుల చట్టం--2014 కింద స్థానిక సంస్థల వద్ద నమోదైన అర్హులైన విక్రేతలకు ఆహార భద్రతా నమోదు విషయంలో వెసులుబాటు ఉన్నప్పటికీ ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

పాడైన ఆహార విక్రయాలకు చట్టపరమైన చర్యలు

ఆహార భద్రతా చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం వినియోగదారుడు కోరిన నాణ్యతకు భిన్నంగా లేదా నిబంధనలకు విరుద్ధంగా ఆహారాన్ని విక్రయిస్తే సాధారణంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ఈ సెక్షన్ కింద ప్రత్యేకంగా పేర్కొన్న చిన్న ఆహార వ్యాపారులకు జరిమానా గరిష్ఠ పరిమితి రూ.25 వేలు. సెక్షన్ 51 ప్రకారం నిర్దేశిత ప్రమాణాలకు తగ్గని ఆహారాన్ని విక్రయిస్తే రూ.5 లక్షల వరకు జరిమానా ఉంటుంది. సెక్షన్ 52 ప్రకారం తప్పుదారి పట్టించే లేబుళ్లతో ఆహారాన్ని విక్రయిస్తే రూ.3 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఆహారం తయారుచేస్తే సెక్షన్ 56 ప్రకారం రూ.లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.పాడైన పండ్లు లేదా ఇతర ఆహార పదార్థాలను విక్రయించినప్పుడు వాటి పరిస్థితి, పరీక్షల ఫలితాలు, నేర స్వభావాన్ని బట్టి సంబంధిత చట్ట నిబంధనలు వర్తిస్తాయి. అన్ని సందర్భాల్లో ఒకే రకమైన శిక్ష విధించరు.

అధికారుల తనిఖీలు మరింత పెరగాలి

జగిత్యాల శివారు ప్రాంతాల్లో చిన్న వీధి ఆహార కేంద్రాలు, పండ్ల దుకాణాలు, సూపర్‌మార్కెట్లు, పెద్ద మాల్స్‌పై ఆహార భద్రతా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. పండ్ల నాణ్యత, నిల్వ పరిస్థితులు, గడువు ముగిసిన పదార్థాల విక్రయాలు, వంటనూనె నాణ్యత, నీటి స్వచ్ఛతపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. అవసరమైన నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించాలి. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. చిన్న వ్యాపారులను మాత్రమే లక్ష్యంగా చేసుకోకుండా పెద్ద సంస్థలనూ సమానంగా పర్యవేక్షించాలి.

ప్రజలూ ప్రశ్నించాలి.. ఫిర్యాదు చేయాలి

వినియోగదారులు పండ్లు కొనుగోలు చేసే ముందు వాటి తాజాదనం, రంగు, వాసన, బూజు, కుళ్లిన భాగాలను పరిశీలించాలి. కోసిన పండ్లను కొనుగోలు చేసేటప్పుడు నిల్వ పరిస్థితులను గమనించాలి. పాడైన పండ్లు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, అపరిశుభ్రమైన ఆహార విక్రయాలు కనిపిస్తే బిల్లు, ఫొటోలు వంటి ఆధారాలతో సంబంధిత ఆహార భద్రతా అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఆహార భద్రతా సంస్థ అందుబాటులో ఉంచిన ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ సేవ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చు.

ప్రజల ఆరోగ్యంతో రాజీపడొద్దు

చిన్న వీధి వ్యాపారుల ఉపాధిని కాపాడుతూనే పెద్ద సంస్థలతో సహా అన్ని ఆహార విక్రయ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని డా. విజయకుమార్ కోరారు. లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడం సమర్థనీయం కాదన్నారు. ఆహార నాణ్యతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, వ్యాపారులు బాధ్యతగా వ్యవహరించాలని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చిన్న బండి అయినా.. పెద్ద మాల్ అయినా.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హక్కు ఎవరికీ లేదు. ఆహార భద్రత ప్రతి పౌరుడి హక్కు.. నాణ్యత, పరిశుభ్రత ప్రతి వ్యాపారి బాధ్యత. రుచి క్షణకాలం.. ఆరోగ్యం జీవితకాలం!" అని ఆయన స్పష్టం చేశారు.

ఖాదర్ గూడెంలో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య

ప్రజాదర్బార్ ,మనకొండూరు, ఆర్, సి, ప్రతినిధి

మృతుడి పైల్ ఫొటో :

కరీంనగర్ జిల్లా మనకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాదర్‌గూడెం గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్ (40) అనే లారీ డ్రైవర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేఖర్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 26న (సోమవారం) ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. మృతుడి తల్లి ఉప్పరి రామక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



జాతీయ బాక్సింగ్ పోటీల్లో కొండూర్గు అమ్మాయి సత్తా

-అండర్--17 జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన భవ్య తేజ

-షాద్‌నగర్ నియోజకవర్గానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన యువ బాక్సర్



కొండూర్గు అక్టోబర్ 27(ప్రజాదర్బార్):

హైదరాబాద్‌లోని ఉప్పల్ బాక్సింగ్ స్టేడియంలో ఈరోజు నిర్వహించిన అండర్--17 జాతీయ బాక్సింగ్ పోటీల్లో కొండూర్గు గ్రామానికి చెందిన జి. భవ్య తేజ అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారు. కొండూర్గు గ్రామస్తులు జిల్లెల్ల జంగయ్య కుమార్తె అయిన భవ్య తేజ జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి కొండూర్గు గ్రామంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు.దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో భవ్య తేజ తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రజత పతకాన్ని కైవసం చేసుకోవడం విశేషం. కఠోర సాధన, పట్టుదల, క్రమశిక్షణతో జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

--కొండూర్గు నుంచి జాతీయ స్థాయికి.. విజయపథంలో భవ్య తేజ!

ఒక గ్రామం నుంచి జాతీయ స్థాయి క్రీడా వేదికపై రాణించి పతకం సాధించడం చిన్న విషయం కాదని, భవ్య తేజ సాధించిన విజయం ఎంతోమంది యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉప్పల్ బాక్సింగ్ స్టేడియంలో కొండూర్గు గ్రామం, షాద్‌నగర్ నియోజకవర్గం పేరు మారుమోగేలా చేసిన భవ్య తేజ ప్రతిభ అభినందనీయమని పేర్కొంటున్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. భవ్య తేజకు గ్రామస్థులు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తున్నారు.కొండూర్గు కీర్తిని జాతీయ స్థాయిలో చాటిన భవ్య తేజకు హృదయపూర్వక అభినందనలు!

మన బడిలో ఎందుకు ఉండకూడదు

-పేదింటి పిల్లల చదువుకు అండగా 6వ వార్డు సభ్యుడు జహంగీర్-నాడు రూ.55 వేలతో టెంట్‌హౌస్ సామాగ్రి -నేడు సొంత ఖర్చులతో విద్యార్థులకు 10 టేబుళ్లు-బైరంపల్లి ప్రాథమిక పాఠశాలకు టేబుళ్ల అందజేత -ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యమే లక్ష్యంగా ముందడుగు



కొండూర్గు అక్టోబర్ 27(ప్రజాదర్బార్):

"మన ఊరి పిల్లలు కూడా మంచి వాతావరణంలో చదువుకోవాలి.. ఇతర పాఠశాలల విద్యార్థుల మాదిరిగానే మన బడిలో చదివే పిల్లలకు కూడా సౌకర్యాలు ఉండాలి.. మన పిల్లలు నేలపై కాకుండా టేబుళ్లపై కూర్చొని చదువుకుంటే ఎంత బాగుంటుంది..!" అనే ఆలోచనతో బైరంపల్లి గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యుడు జహంగీర్ తన వంతు బాధ్యతగా ముందుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించాలనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో బైరంపల్లి ప్రాథమిక పాఠశాలకు 10 టేబుళ్లను సమకూర్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యాల పట్ల ఆయన చూపిన చొరవ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

-చదువుకు సౌకర్యాలు ఉంటే.. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది!

విద్య అనేది ప్రతి చిన్నారి భవిష్యత్తుకు పునాది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటే వారి అభ్యసనానికి మరింత తోడ్పాటు లభిస్తుంది. పాఠశాలలో సరైన సౌకర్యాలు ఉండటం వల్ల విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకోవడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచుకునేందుకు అవకాశం ఉంటుంది.

ఈ నేపథ్యంలో బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకున్న 6వ వార్డు సభ్యుడు జహంగీర్, తన సొంత ఖర్చులతో 10 టేబుళ్లను అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగాలనే ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చర్య ద్వారా స్పష్టమవుతోంది.

--నాడు రూ.55 వేలతో టెంట్‌హౌస్ సామాగ్రి.. నేడు బడి పిల్లల కోసం టేబుళ్లు!

సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే ఆలోచనతో గతంలోనూ జహంగీర్ తన వంతు సహకారం అందించారు. నాడు సుమారు రూ.55 వేల విలువైన టెంట్‌హౌస్ సామాగ్రిని సమకూర్చగా, నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి టేబుళ్లను అందించడం ద్వారా మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఒకవైపు గ్రామంలో అవసరమైన కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం, మరోవైపు చిన్నారుల విద్యకు ఉపయోగపడే సౌకర్యాలను కల్పించేందుకు ముందుకు రావడం ఆయన సేవా దృక్పథాన్ని తెలియజేస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు అవసరమైన వస్తువులు అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పడవచ్చనే ఆలోచన ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుంది.

--"మన ఊరి పిల్లలకు కూడా మంచి సౌకర్యాలు ఉండాలి!"

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు కూడా ప్రతిభలో ఎవరికీ తీసిపోరు. వారికి అవసరమైన ప్రోత్సాహం, తగిన వాతావరణం, చదువుకు అనుకూలమైన సౌకర్యాలు లభిస్తే అనేక రంగాల్లో రాణించే అవకాశాలు ఉంటాయి. అందుకే గ్రామంలోని పాఠశాల అభివృద్ధి అనేది కేవలం ఉపాధ్యాయులు, అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, దాతలు కూడా భాగస్వాములు కావాల్సిన అంశం.బైరంపల్లి ప్రాథమిక పాఠశాలకు 10 టేబుళ్లను అందించడం ద్వారా జహంగీర్ విద్యార్థుల అవసరాన్ని గుర్తించి స్పందించారు. ఈ సహకారం పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడటంతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది.

--ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ చేయూతనివ్వాలి

ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యార్థులకు సరిపడా బెంచీలు, టేబుళ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉండాలి. ఇందుకోసం ప్రభుత్వ శాఖలతో పాటు గ్రామ పంచాయతీలు, పాఠశాల నిర్వహణ కమిటీలు, పూర్వ విద్యార్థులు, దాతలు సమన్వయంతో ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి.ఈ క్రమంలో బైరంపల్లి ప్రాథమిక పాఠశాలకు జహంగీర్ అందించిన 10 టేబుళ్లు ఒక చిన్న సహకారంగా కనిపించినా, దాని వెనుక ఉన్న ఆలోచన మాత్రం ఎంతో విలువైనది. మన గ్రామంలోని పిల్లలకు కూడా మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే సంకల్పమే ఈ కార్యక్రమానికి ప్రధాన ప్రేరణగా నిలుస్తోంది.

--అభినందనలకు అర్హమైన చొరవ

పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన రీతిలో సహకారం అందిస్తే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చు. పెద్ద మొత్తంలో విరాళాలు ఇవ్వడం ఒక్కటే సేవ కాదు; విద్యార్థులకు అవసరమైన వస్తువును గుర్తించి అందించడం కూడా సమాజానికి ఉపయోగపడే మంచి కార్యమే.బైరంపల్లి ప్రాథమిక పాఠశాలకు 10 టేబుళ్లను సొంత ఖర్చులతో అందించిన 6వ వార్డు సభ్యుడు జహంగీర్ చొరవ ఈ విషయాన్ని గుర్తుచేస్తోంది. గ్రామంలోని పిల్లలు చదువులో ముందుకు సాగాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది."మన బడిలో మన పిల్లలకు అన్ని సౌకర్యాలు ఎందుకు ఉండకూడదు? మన ఊరి పిల్లలు కూడా టేబుళ్లపై కూర్చొని ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలి!" అనే ఆలోచనతో చేపట్టిన ఈ ప్రయత్నం బైరంపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని, మరింత మంది దాతలు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు రావాలని ఆశిద్దాం.

మొగ్దుంపూర్ లో అమ్మవార్లకు ఘనంగా బోనాల సమర్పణ



ఉట్కూర్ , అక్టోబర్ 27 (ప్రజా దర్బార్):

మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ ఊర లక్ష్మమ్మ, గజలమ్మ, మైసమ్మ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.ప్రతి సంవత్సరం వరి పంట సమృద్ధిగా పండాలని, గ్రామ రైతులకు అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు.మహిళలు బోనాలతో, యువకులు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో భక్తిభావం నెలకొంది. గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమలేష్, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ పెద్దలు, మాజీ ఉప సర్పంచ్ వెంకట రాములు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మునుగోడు ప్రాంతానికి కృష్ణా జలాలు అందించడంలో ఎమ్మెల్యే రాజీలేని పోరాటం : మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

-శివన్న గూడెం రిజర్వాయర్ కు కృష్ణా జలాల తరలింపుకు ఎమ్మెల్యే చేసిన కృషికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారు

-ఈ ప్రాంతానికి కృష్ణాజలాల సరఫరాకు ప్రభుత్వ అనుమతి తెచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మునుగోడు అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)

మునుగోడు ప్రజల ఆనందోత్సవాల నడుమ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం... ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ కలిగిన మునుగోడు ప్రాంతాన్ని కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మూడేళ్ల కృషి ఫలితంగానే శివన్న గూడెం ప్రాజెక్టుకు ఎదుల రిజర్వాయర్ నుండి నీటి తరలింపుకు ప్రభుత్వం ఆమోదం లభించిందని చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తరలించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ, ప్రజల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతోనే డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం ప్రాజెక్టుకు నీటి తరలింపు పనులకు ప్రభుత్వం 1,800కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో నల్గొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల త్రాగు,సాగునీటి సమస్య తీరనుందన్నారు. మునుగోడు ప్రాంత ప్రయోజనాల కోసం, నీటి తరలింపు విషయంలో మునుగోడు ఎమ్మెల్యే ఎన్నడూ రాజీ పడలేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మునుగోడు ఎమ్మెల్యేకు ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బూడిద లింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పాలకూరి యాదయ్య గౌడ్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానేటరీ కమిటీ సభ్యులు జంగిలి నాగరాజు, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహాగౌడ్, గోపగోని పాపయ్య గౌడ్, జక్కుల రేవతి మహేష్, తీర్వారి నాగమణి ఆంజనేయులు, చీమల రాజు, దాసరి గోవర్ధన్, మండల నాయకులు జాల వెంకన్న యాదవ్, నకరేకంటి యాదయ్యగౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, మిర్యాల వెంకన్న, మక్కెన అప్పారావు, మందుల బీరప్ప, ఎండి అన్వర్, జక్కుల శ్రీను, నడిపల్లి యాదగిరి, ముచ్చపోతుల శ్రీను, ముచ్చపోతుల నరసింహ, ఆరేళ్ల సైదులు, ఆవుల శ్రీను, తాటికొండ సైదులు, పోలగొని ప్రకాష్, ఆనగంటి కృష్ణ, శంకర్, పంతంగి స్వామి, పాలకూరి మహేష్, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ముప్ప రవీందర్ రెడ్డి,దర్శనం పవన్, ధాం రవి, దోటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సారపాక సుందరయ్య నగర్‌లో పోలీసుల మెరుపు దాడులు

- కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో 43 వాహనాల గుర్తింపు

- గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం

- రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ అక్టోబర్ 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు యంత్రాంగం నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాకలోని సుందరయ్య నగర్‌లో సోమవారం తెల్లవారుజామున విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందాలను కూడా వినియోగించారు. కాలనీలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. 43 వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేవని గుర్తింపు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా, సరైన ధ్రువపత్రాలు లేని 43 వాహనాలను గుర్తించారు. వీటిలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

తనిఖీల అనంతరం పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియజేయాలని కోరారు. నేరాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని పిలుపునిచ్చారు. వాహనాలకు అవసరమైన ధ్రువపత్రాలు కలిగి ఉండటంతో పాటు, రహదారి భద్రతకు సంబంధించిన నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.



శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

కాలనీలు, నివాస ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం వంటి లక్ష్యాలతో ఇటువంటి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించినప్పుడే శాంతియుత వాతావరణాన్ని కొనసాగించగలమని పేర్కొన్నారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్వంచ సీఐ సతీష్ కుమార్, ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐలు నాగ బిక్షం, రామ్మూర్తి, ఇతర ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నారు. మొత్తం సుమారు 50 మంది సిబ్బంది ఈ తనిఖీల్లో భాగస్వాములయ్యారు.

డిసెంబర్ నెలాఖరులోగా 550 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27


ప్రజాదర్బార్ నాగర్ కర్నూల్ ర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న 550 పడకల ఆసుపత్రి పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ మంగళవారం సందర్శించి క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ మాట్లాడుతూ. నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న 550 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను రానున్న డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నమూనా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి నాణ్యతతో పాటు పనుల ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేయడమే కాకుండా, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి నిర్మాణం నాణ్యతతో ఉండాలని సూచించారు.నిర్మాణంలో మిగిలి ఉన్న పనులను గుర్తించి, వాటి పూర్తికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేసేలా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి సులేమాన్, ఇంజనీరింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, ఇతర మెడికల్ కళాశాల అధికారులు తదితరులు ఉన్నారు.



పల్లె అందమే ప్రగతికి పునాది..!

-మహాదేవపూర్ గ్రామానికి కొత్త శోభ తీసుకొస్తున్న సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి -రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు.. చెట్లకు రంగులద్దుతూ గ్రామ సుందరీకరణ





కొందుర్గు అక్టోబర్ 27(ప్రజాదర్బార్):

పల్లె బాగుంటేనే పట్టణం బాగుంటుంది.. పట్టణం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. రాష్ట్రం బాగుంటేనే దేశం బాగుంటుంది.. కొందుర్గు మండలంలో ఆదర్శ గ్రామంగా చెయ్యాలి అనే సంకల్పంతో మహాదేవపూర్ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాల నిర్మాణమే కాకుండా పల్లె పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా మార్చడమనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు.గ్రామంలోని రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ, రోడ్డు పక్కన ఉన్న చెట్లకు రంగురంగుల రంగులు అద్దుతూ గ్రామ సుందరీకరణ పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంతో గ్రామ రహదారులు మరింత అందంగా కనిపించడంతో పాటు పల్లెకు కొత్త రూపురేఖలు సంతరించుకుంటున్నాయి. ఒకప్పుడు సాధారణంగా కనిపించిన వీధులు ఇప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి.

-పల్లె పరిశుభ్రతే ప్రగతికి తొలి మెట్టు

గ్రామ పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, అందమైన వాతావరణం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ భావిస్తున్నారు. ఈ దిశగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనాన్ని పెంపొందించడం, రహదారుల పరిసరాలను అందంగా తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే మహాదేవపూర్ మరింత సుందరమైన పల్లెగా రూపుదిద్దుకోనుంది. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కూడా తోడైతే మరిన్ని మార్పులు సాధ్యమవుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు కాదు.. మన పల్లెను మనసుకు నచ్చేలా తీర్చిదిద్దడం కూడా! అనే సందేశాన్ని మహాదేవపూర్ గ్రామంలో చేపడుతున్న సుందరీకరణ పనులు చాటిచెబుతున్నాయి.

అరుదైన గౌరవం అందుకున్న సోనాల వాసి..

-భారతరత్న ఏపీజే అబ్దుల్ కాలం ఎక్సిలెన్సీ 2026-అవార్డు అందుకున్న బొమ్మెత సుభాష్



సోనాల ప్రజా దర్బార్ 27 అక్టోబర్:

అదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన బొమ్మెత సుభాష్ ఆరోగ్యశాఖలో 30 సంవత్సరాలుగా, సంగేమ్ చారిటబుల్ ట్రస్ట్ 295 వారాలుగా డాక్టర్ సంగేమ్. సుదీప్ కుమార్ ప్రతి ఆదివారం అన్నదానం సామాజిక కార్యక్రమాల్లో సేవ చేస్తున్న సందర్భంలో ఆయన చేసిన సేవకుప్రతిష్టత్మకమైన అవార్డు "భారత రత్నా" ఏపీజే అబ్దుల్ కాలంగారి 95 వ, జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ సరస్వతా పరిషత్ (మేఘ సిటీ నవకల వేదిక) హైదరాబాద్ వారి సౌజన్యంతో అవార్డు అందుకోవడం జరిగింది.ఒక పక్క ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోపక్క సామజిక కార్యక్రమాలు చేస్తూ గత కరోనా కష్టకాలమునుండి సంగేమ్ చారిటేబుల్ నిర్వహిస్తున్న (ఆదివారం– అన్నదానం) కార్యక్రమం లో పాల్గొంటు గత 295 ఆదివారలుగా అలుపెరగని అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రముఖ న్యాయవాది డా. సుదీర్ కుమార్ తల్లి స్వర్గీయ. గిర్రబాయి సంగేమ్ పేరు మీదా పేదల కడుపునింపే ఈ బృహత్తారా కార్యక్రమం లో నాకు అవకాశం రావడం నా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. గతములోకూడా సత్య సంగీతా కళా నీకేతన్ వారిద్వారా రవీంద్రభారతి లో మరియు త్యాగరాజా గానసభలో "సేవారత్నా" అవార్డును పెద్దల సమక్షంలో సన్మానం పొంది మెమోంటోలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రముఖులు తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదన చారి , మాజీ కేంద్రమంత్రి సముద్రాల. వేణుగోపాలచారి ,దైవజ్ఞ శర్మ , తెలంగాణ దీజ సంఘాల కమిషన్ వకులాభరణం . కృష్ణమోహన్ , బద్రీనాథ్ డీసీపీ డ ూాణ సీఎం ఆఫీసర్ , సంగేమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. సంగేమ్ సుధీర్ కుమార్ న్యాయవాది , అనకాపల్లి మల్లికార్జున, ఫౌండర్ గారి సమక్షములో వారి చేతులమీదుగా శాలువాతో సన్మానం పొంది షీల్డ్ లు అందుకోవడం జరిగింది. అదేవిధంగా గతంలో జిల్లా స్థాయిలో నా 26 సం, రాల ఉద్యోగ జీవితంలో ప్రజలకు చేసిన సేవకు గుర్తింపుగా "ఉత్తమ ఉద్యోగిగా" జిల్లా అధికారులు , ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంశ పత్రాలు, సన్మాన పొందడం నన్ను మరింత బాధ్యతలు పెంచిందని బొమ్మెత . సుభాష్ అన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ



నల్లగొండ అక్టోబర్ 27 (ప్రజాదర్బార్)

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ మంగళవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం 154 మంది, మన తెలంగాణ లో నలుగురు పోలీసులు అమరులయ్యారని వారి త్యాగాలు చిరస్మరణీయమని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు, ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ఎన్. జి కళాశాల, రామగిరి, క్లాక్ టవర్ మీదుగా కొనసాగింది. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి సేవలను ప్రజలకు తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా పోలీస్ శాఖ ప్రజలకు శాంతి, భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,12వ బేటాలియాన్ అడిషనల్ కమెండెంట్ నాగేశ్వరావు, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

మునుగోడు అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)

నీటి తరలింపునకు కృషి చేసిన రాజ్ గోపాల్ రెడ్డి పై హర్షం వ్యక్తం చేస్తున్న నియోజక వర్గ ప్రజలు నల్గొండ జిల్లాలో అత్యదికంగా వెనుకబాటుకు గురైన మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి శివన్నగూడెం రిజర్వాయర్ కు ఏదుల నుండి నీటి తరలింపునకు విశేష కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మునుగోడు మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు.నియోజకవర్గ అబివృద్ధే ద్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అదికారులతో సమీక్షలు చేస్తూ అబివృద్ధి కోసం కృషి చేస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మరియు వలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం..

ప్రాణదానమే లక్ష్యం



-రక్తదానం ప్రాణదానంతో సమానం..
ఏసీపీ లక్ష్మీనారాయణ
-రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసిన
షాద్ నగర్ పట్టణ సీఐ సీతారాం

రంగారెడ్డి బ్యూరో 27 అక్టోబర్ (ప్రజాదర్బార్):

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సమాజ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ చేపట్టిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత, స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు. యువసత్తా అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేనందున అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన యువత రక్తదానంపై అవగాహన పెంచుకొని సామాజిక బాధ్యతగా ఈ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు.పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఏసీపీ పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అమరవీరుల సంస్మరణను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన దాతలకు ఏసీపీ లక్ష్మీనారాయణ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. రక్తదాతల సేవలను కొనియాడుతూ, అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి సహాయపడేందుకు రక్తదాన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సీతారాం, ఎస్సై లో శ్రీకాంత్, సైదులు, ప్రణయ్,పోలీసు అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది, యువత పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ శూన్యమేనా




-పిల్లలు కొరత.. స్టాక్ వస్తుంది.. తిరిగి వెళ్తుందా -గడువు తేదీల ముద్రణలోనూ అవకతవకల ఆరోపణలు

చండ్రుగొండ, అక్టోబర్ 27 ప్రజా దర్బార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రగొండ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, అధికారుల పర్యవేక్షణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాల్లో పిల్లల హాజరు, స్టాక్ వినియోగం, రిజిస్టర్ల నిర్వహణతో పాటు సరుకుల గడువు తేదీల ముద్రణ అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.కొన్ని కేంద్రాల్లో పిల్లల హాజరు తక్కువగా ఉంటోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా కేంద్రాలకు ఎంతమంది పిల్లలు హాజరవుతున్నారు? రిజిస్టర్లలో నమోదవుతున్న వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా? పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ అవుతోందా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహార సరుకులు పూర్తిస్థాయిలో వినియోగమవుతున్నాయా? మిగిలిన స్టాక్ తిరిగి పంపిస్తున్నారా? స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలకు వాస్తవ నిల్వలకు పొంతన ఉందా? అనే అంశాలపై తనిఖీలు నిర్వహించాలి. సరుకుల సరఫరా నుంచి పిల్లలకు పంపిణీ చేసే వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలని ప్రజలు కోరుతున్నారు.అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాల ప్యాకెట్లపై తయారీ తేదీ, గడువు తేదీ ముద్రణ వివరాలు సక్రమంగా ఉన్నాయా? గడువు తేదీలు స్పష్టంగా కనిపిస్తున్నాయా? తేదీల ముద్రణలో మార్పులు, చెరిపివేతలు లేదా ఇతర అవకతవకలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే వాటిని అధికారులు నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. పిల్లలకు పంపిణీ చేసే ఆహార పదార్థాల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వకూడదు. అనుమానాస్పద ప్యాకెట్లను పరిశీలించి, అవసరమైతే నమూనాలను పరీక్షలకు పంపించి వాస్తవాలను నిర్ధారించాలి.

రిజిస్టర్ల నిర్వహణపై సీడీపీఓ తనిఖీలు ఎక్కడ





అంగన్వాడీ కేంద్రాల్లో హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, ఆహార పంపిణీ వివరాలు, ఇతర రికార్డులను సీడీపీఓ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? తనిఖీల్లో లోపాలు గుర్తిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? తనిఖీల నివేదికలు ఉన్నాయా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? లేక ఇతరులపై ఆధారపడుతున్నారా? అనే ఆరోపణలపైనా విచారణ జరగాలి. కేంద్రాల నిర్వహణ, పిల్లల హాజరు, సరుకుల వినియోగం, రికార్డుల నిర్వహణలో బాధ్యత ఎవరిదో స్పష్టంగా నిర్ధారించాలి.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి

అంగన్వాడీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పిల్లల హాజరు, స్టాక్ నిల్వలు, సరుకుల గడువు తేదీల ముద్రణ, నాణ్యత, రిజిస్టర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. లోపాలు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం జరగకుండా సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక ఫైళ్లకే పరిమితమవుతారా? అన్నది వేచి చూడాలి.

గోమాత రక్షణే మా లక్ష్యం ....

- గోమాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

-గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రవికుమార్ హెచ్చరిక -తల్లి ప్రేమ, గోమాత ప్రేమ ఒక్కటే - గోవుల సంరక్షణ మనందరి బాధ్యత

ఛర్ల/ భద్రాద్రి అక్టోబర్ 27 (ప్రజా దర్బార్ ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గో సంరక్షణకు ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది.గ్రామ పంచాయతీ వరిధిలో గోవులను వధించినా,గోమాంసం విక్రయించినా,నిల్వ ఉంచినా పంచాయతీ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రవికుమార్ హెచ్చరించారు.గ్రామంలో గత కొన్ని రోజులుగా అక్రమంగా గోమాంస విక్రయాలు జరుగుతు న్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సర్పంచ్ గ్రామ పెద్దలు,యువకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోనే గోవధ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని తీర్మానించారు.

సర్పంచ్ ఏమన్నారంటే

మన సంస్కృతిలో గోవును తల్లిగా పూజిస్తాం.తల్లి ప్రేమ,గోమాత ప్రేమ ఒక్కటే.గోవులను వధించడం మహా పాపం.గ్రామంలో శాంతి భద్రతలు,ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే పంచాయతీ చట్టప్రకారం జరిమా నాతో పాటు, రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని సర్పంచ్ తుర్రం రవికు మార్ తెలిపారు.ఇకపై గ్రామంలో తనిఖీల కోసం ప్రత్యేక బృందా న్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామస్తులు ఎటువంటి అక్రమాలను గమనిం చినా వెంటనే పంచాయతీ కార్యాలయానికి తెలియజేయాలని కోరారు.

గ్రామస్తుల హర్షం:

సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు.గోవుల సంరక్షణ మనందరి బాధ్యత అని,సర్పంచ్ నిర్ణయానికి పూర్తి మద్దతు ఇస్తామని గ్రామ పెద్దలు తెలిపా రు.

కేజీబీవీ బచ్చన్నపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





జనగామ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్)

విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు., జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యా బోధన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి, విద్యార్థుల కోసం ఏయే వంటకాలు తయారు చేస్తున్నారని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంకాయ కూర, పప్పు, అన్నం వండుతున్నామని వంట సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఆ రోజు భోజన మెనూలో ఏయే వంటకాలు ఉన్నాయని ప్రశ్నిస్తూ, పాఠశాలలో ఏర్పాటు చేసిన మెనూ చార్ట్‌ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? అనే విషయాలను తెలుసుకున్నారు. భోజనం అనంతరం విద్యార్థులకు పెరుగు అందిస్తున్నారా? అని కూడా ఆరా తీశారు.పాఠశాలలోని మూత్రశాలలను పరిశీలించి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. అదే విధంగా సరుకుల నిల్వ గదిని సందర్శించి, విద్యార్థులకు అవసరమైన సరుకుల నిల్వ, వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.అనంతరం ఇంటర్మీడియట్ తరగతి గదిని సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి సంబంధించిన వివరాలను పరిశీలించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, గణితంలోని నిరూపక రేఖాగణితం అంశంపై ప్రశ్నలు అడిగి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు.పదో తరగతి విద్యార్థులతోనూ కలెక్టర్ మాట్లాడి, చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా క్రమం తప్పకుండా చదవాలని సూచించారు. గణితంలో వేగంగా లెక్కలు చేయడంపై (ఫాస్ట్ మ్యాథ్స్) విద్యార్థులను ప్రశ్నించారు. అన్ అకాడమీ ద్వారా ఆన్‌లైన్‌లో పాఠాలు నేర్చుకుంటున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఎన్ని అధ్యాయాలు పూర్తి చేశారని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. అలాగే గెట్ ఇట్ రైట్ పుస్తకంలో ఎన్ని అధ్యాయాలు పూర్తిచేశారనే వివరాలపై కూడా ఉపాధ్యాయులను ఆరా తీశారు. అధ్యాయాల వారీగా విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు.ఈ తనిఖీలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుతున్న వెదిరే బ్రదర్స్



మునుగోడు అక్టోబర్ 26 (ప్రజా దర్బార్)

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న పేదవారికి అండగా కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరె పూలమ్మ పౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న కొంపల్లి గ్రామానికి చెందిన లిబోయపర్తి మహేందర్ ను సోమవారం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో స్వయంగా పరామర్శించి, వైద్య ఖర్చులకు కోసం వారి కుటుంబ సభ్యులకు లియాబై వేల 50,000/- రూపాయలను అందజేశారు. మహేందర్ కుటుంబ సభ్యులు వెదిరే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల సైకిల్ ర్యాలీ

- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

ములుగు,అక్టోబర్ 27 (ప్రజాదర్బార్):

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమరవీరుల నిస్వార్థ సేవలు,ధైర్యసాహసాలు, ప్రజల రక్షణ కోసం చేసిన ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సందేశమిచ్చారు. కార్యక్రమాన్ని ఆపరేషన్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి. తిరువతి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఎస్‌డీపీఓ నలువాల రవీందర్, సీఐలు దారం సురేష్, కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు స్వామి, వెంకటనారాయణ, శ్రీకాంత్, ఎస్సైలు కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, కమలాకర్, జగదీష్, చల్లా రాజు, బుట్ట చంద్రశేఖర్, సాయి కృష్ణ, ఆర్ఎస్ఐలు సందీప్, అవినాష్‌తో పాటు క్యూ ఆర్‌టీ ప్రత్యేక బలగాల సిబ్బంది పాల్గొన్నారు.



ఈవీఎం గోదాం తరలింపునకు ప్రత్యామ్నాయ వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో ప్రస్తుతం ఉన్న ఈవీఎం గోదాం జాతీయ రహదారి--167 కే నిర్మాణ పనుల పరిధిలోకి వస్తున్న నేపథ్యంలో, ఈవీఎం గోదాంను నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డుకు తరలించేందుకు అవనరమైన ప్రత్యామ్నాయ భవన వసతులను అదనపు కలెక్టర్ బి చేన్నయ్య, నాగర్ కర్నూల్ ఆర్డిఓ అర్చన లతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం గోదాం ఏర్పాటుకు అనువైన గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, గోదాం తరలింపునకు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లను నకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన ఈవీఎం గోదాం నిర్మాణం పూర్తయ్యే వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) భద్రత, రక్షణ, నిల్వకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర భద్రతావరమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.ఈవీఎం గోదాం తరలింపు ప్రక్రియను చేపట్టే ముందు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల నుంచి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అనుమతులు లభించిన అనంతరమే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం తరలింపు చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



ప్రతి విద్యార్థిని ఏదో ఒక క్రీడలో నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





జనగామ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్)

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో పీఎం శ్రీ పాఠశాలలు – విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జఔూచీ (ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు) 2026–27 ఆటలు, క్రీడా పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, ఆటలు, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనసులో ఆందోళనలు, బాధలు ఉన్నప్పుడు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం పొందవచ్చని, ఆటలు, క్రీడలు ఆడటం ద్వారా ఉత్సాహంగా, సానుకూల దృక్పథంతో పనులు చేయగలుగుతారని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. చిన్న వయసు నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వారి కృషి ఫలితంగానే జనగామ జిల్లా విద్యా రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3,000 మంది విద్యార్థులు అదనంగా చేరడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా, క్రీడా సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా చెస్ ఆడటం వల్ల ఆలోచనా సామర్థ్యం, గణిత నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మెరుగుపడతాయని వివరించారు. టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు ఏకాగ్రత, వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో పారా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా, కనీసం ఒక క్రీడలోనైనా నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలని కోరారు. చదువుకు ఇచ్చే ప్రాధాన్యతతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, సమానత్వ భావన, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఇవి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమంలో విద్యార్థులు ఇండోర్, అవుట్ డోర్ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని, తమలోని ప్రతిభను వెలికితీయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకుని, క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, ఎస్జీఎఫ్ కార్యదర్శి గోర్ సింగ్, సీఎంఓ యాదగిరి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

110 ఏళ్ల శతాధిక వృద్ధుడు మృతి



మంగపేట,అక్టోబర్ 27 (ప్రజాదర్బార్):

ములుగు జిల్లా మంగపేట మండలం నర్సాపూర్ బోర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల రమేష్ తండ్రి రావుల రామయ్య (110) మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ గ్రామానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రావుల రామయ్య మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండేటి రాజు యాదవ్,రావుల రమణ,చల్లగురుగుల తిరుపతి, పంజాల సత్యం, యర్రంశెట్టి రామకృష్ణ (రవి), గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

బీవీజి రాం జీ కూలీల హాజరు శాతం పెంచాలి : జెడ్పి సీఈఓ బి. రవి..

ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ..

క్షేత్రస్థాయిలో ఫారం ఫండ్ పరిశీలన



సోనాల ప్రజా దర్బార్ 27 అక్టోబర్:

సోనాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆదిలాబాద్ జెడ్పి సీఈఓ బి. రవి కార్యాలయ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో బి.వి.జి రాంజీ లో నిర్మిస్తున్న ఫారం ఫండ్ పనులను పరిశీలించారు. రైతు జుంగాల భోజన్న తో మాట్లాడి నీటి వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఎల్ నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడుతుందని అధిక శాతం నీటి నిలువలు ఉన్న రైతులు అవసరమైతే ప్రజల అవసరాలకు ఇచ్చే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా సోనాల మండలంలో నాలుగు గ్రామ పంచాయతీలకు గ్రామపంచాయతీ కార్యాలయాలు నిర్మించుకోవాలని, మండలంలో ఉన్నటువంటి వివో భవనాలు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ రత్నాకర్ రావు కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య 75 నుంచి 80 శాతం పెంచాలని, ప్రతి గ్రామంలో ఇనుకుడు గుంటలు నిర్మించాలని, బి వి జి రాంజీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్, సీనియర్ మెట్లు ఎప్పటికప్పుడు హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సోనాల ఎంపీడీవో రత్నాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పి. ప్రభు, సోనాల గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, బి వి జి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రకల్లో 112 వ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ మంత్ కేశవ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)

నాగర్ కర్నూల్ తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామ రైతు వేదికలో రైతులతో కలిసి 112వ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నుంచి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అందించిన సలహాలు, సూచనలను జిల్లా కలెక్టర్ రైతులతో కలిసి వీక్షించారు. సూపర్ ఎల్ నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు, బిందు సేద్యం ద్వారా కూరగాయలు, ఆకుకూరల సాగు వంటి అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, సాగునీటి సమర్థ వినియోగం, పంటల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు వివరించిన అంశాలను రైతులు తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకునే మార్పులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ నిపుణులు సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, నేల స్వభావం, పంట అవసరాలను పరిగణనలోకి తీసుకొని సాగు ప్రణాళిక రూపొందించుకోవడం కీలకమని వివరించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించుకోవచ్చని, అందుబాటులో ఉన్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .నీటివనరులను పొదుపుగా వినియోగించుకోవడంలో బిందు సేద్యం కీలక పాత్ర పోషిస్తుందని వ్యవసాయ నిపుణులు వివరించారు. ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరల సాగులో పంట అవసరాలకు అనుగుణంగా నీటిని అందించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని సూక్ష్మ సేద్య పద్ధతులను అవలంబించడం, పంటల అవసరాలకు అనుగుణంగా నీటి యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా సాగును మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు.రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర స్థాయి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలు గ్రామస్థాయిలోని రైతులకు చేరువవుతున్నాయి. పంటల సాగు, నీటి యాజమాన్యం, వాతావరణ మార్పులు, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి. రైతులు తమ వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నిపుణుల సూచనలు తీసుకోవడం ద్వారా సాగులో తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

రామారెడ్డి అభివృద్ధి జోరు.. పోసానిపేట్‌లో మహిళా సమాఖ్య భవనం ప్రారంభం, రూ.42.80 కోట్లతో రహదారులకు శంకుస్థాపన





రామారెడ్డి, 27 అక్టోబర్, (ప్రజాదర్బార్) :

ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డిలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ దూసుకుపోతున్నారు. తాజాగా రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల చిరకాల వాంఛ నెరవేరింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీమతి సీతక్కతో కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ నూతన మహిళా సమాఖ్య భవనాన్ని ఘనంగా ప్రారంభించారు.రూ. 10 లక్షలతో మహి ళా సమాఖ్య భవనం ప్రారంభం గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు తమ కార్యకలాపాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనం కావాలని గతంలో ఎమ్మెల్యే మదన్ మోహ న్‌ను కోరారు.స్పందించిన ఆయన వెంటనే రూ.10 లక్షల నిధులను మంజూరు చేయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించారు.ఈ కార్యక్రమానికి విచ్చే సిన మంత్రి సీతక్కకు, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు ఘనస్వా గతం పలికారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వ యం సమృద్ధి సాధించడంలో ఎస్. హెచ్.జి సంఘా లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు..ఎల్లారెడ్డిలో రహదారులకు మహర్దశ: ?42.80 కోట్లతో అభివృ ద్ధి పనులకు శ్రీకారం...మహిళా భవన ప్రారంభోత్స వంతో పాటు, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో రవాణా రంగం అభివృద్ధికి మరో కీలక మైలురాయి పడింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూవీ) ఫేజ్--1 కింద రూ. 42.80 కోట్ల భారీ వ్యయంతో 71.63 కిలో మీటర్ల మేర గ్రామీణ రహదారుల అభివృద్ధికి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థా పన చేశారు.మోషంపూర్ చౌరస్తా వద్ద: రామారె డ్డి మండల పరిధిలోని పోసానిపేట, రంగంపేట గ్రామాల సరిహద్దులో ఈ శంకుస్థాపన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.ప్రత్యేక పనులు: ఇందు లో భాగంగా చీన--44 జాతీయ రహదారి నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి మీదుగా మోషంపూర్ వరకు రూ. 4.70 కోట్ల వ్యయంతో 6.40 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ రోడ్ల నిర్మాణంతో మారుమూల గ్రామాల మధ్య ర వాణా సౌకర్యాలు మెరుగవడమే కాకుండా, రైతులు, విద్యార్థులు, వ్యాపారుల ప్రయాణ ఇబ్బందు లు పూర్తిగా తొలగిపోనున్నాయి. మాటల్లో కాకుం డా చేతల్లో అభివృద్ధి అంటే ఏమిటో నిరూపిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు.

దేవేందర్ నగర్ కాలనీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం..భక్తులకు అన్నప్రసాద వితరణ



మేడిపల్లి,అక్టోబర్27(ప్రజాదర్బార్) :

బోడుప్పల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో శ్రీ వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

ప్రతి ఏడాది సంప్రదాయంగా నిర్వహించే అమ్మవారి ఒడి బియ్యం,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. ఊరటి మహేష్, నాగయ్యపల్లి మల్లేష్,ఎస్.కె.రహీం,పడిశాల మహేందర్ అన్నప్రసాద వితరణకు దాతలుగా వ్యవహరించి కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి పూజలు, అన్నదాన కార్యక్రమంతో ఉత్సవ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల రాకతో దేవేందర్ నగర్ కాలనీలో పండుగ సందడి కనిపించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. భక్తుల సహకారంతో ఇటువంటి ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాలను ప్రతి ఏడాది నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి, దయ్యల అలివేలు,శ్రీ వైష్ణవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కల రాజు,కుక్కల స్వామి,భిక్షపతి,సాయి కిరణ్,వినోద్,కిరణ్,రాజు యాదవ్,బాలు,చంద్,మరాటి యశ్వంత్,లక్కీ,నాని,మణి,శశి,సాయి కుమార్,నవీన్ ,సాయి,చరణ్,ఓంకార్,మహేష్,ఉపేంద్,ప్రణయ్,మరాటి సాయితేజ,భరత్,కుక్కల రాజమ్మ,వద్మ,కళమ్మతో పాటు యూత్ అసోసియేషన్ సభ్యులు,మహిళలు,యువత, భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలతో యాజమాన్యాలు చెలగాటం

-క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు

-పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రైస్ మిల్లులు

మిర్యాలగూడ/వేములపల్లి అక్టోబర్ 27 ప్రజాదర్బార్ :-

తెలంగాణలోని రైస్ మిల్లులో యజమాన్యాలు కార్మికుల ప్రాణరక్షణ, పని ప్రదేశంలో భద్రత, పారిశుద్ధ్యం, వేతనాలు, పని గంటలు వంటి అంశాల్లో వర్తించే చట్టాలు నిబంధనలు పాటించాలి. ముఖ్యంగా యంత్రాల వద్ద పనిచేసే కార్మికులు, బాయిలర్ విభాగంలో పనిచేసేవారు ధాన్యం లోడింగ్, అన్లోడింగ్ చేసే సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు యాజమాన్యాలు చేయాలి. కానీ మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న మిల్లులో ఇలాంటి నిబంధనలు కనిపించడం లేదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిర్యాలగూడ పట్టణం అంటేనే రైస్ మిల్లులకు పెట్టింది పేరు. రోజురోజుకు పుట్టగొడుగుల రైస్ మిల్లులు పుట్టుకొస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైస్ మిల్లర్లకు అధికారుల , ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగానే ఉన్నాయని చర్చ జరుగుతుంది. అందుకే కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగిన ఆలస్యం చేయడం వెనక ప్రజాప్రతినిధులు అధికారుల అండదండలే కారణమని ప్రజలు విమర్శిస్తున్నారు. కార్మికుల భద్రతకు ఎటువంటి సెక్యూరిటీ కల్పించకపోవడంతో కార్మికులు ప్రాణాలు వదిలేస్తున్న సంఘటనలు మిర్యాలగూడ పరిధిలోని రైస్ మిల్లులో తరచూ జరుగుతున్నది. ఈ మిల్లుల యాజమాన్యం కార్మికుడు మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుంది అనే ఆలోచన లేకుండా ధనార్జనే ధ్యేయంగా కార్మికుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తమ వ్యాపారాన్ని లాభాల బాటలో నడుపుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.



జిల్లా యాదగిరి మిర్యాలగూడ ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు

గతంలో వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులో గల నూతనంగా నిర్మిస్తున్న మిల్లులో కార్మికులు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. రెండు రోజుల క్రితం శెట్టిపాలెం గ్రామ శివారులో గల మహా తేజ మిల్లులో పొట్టులో పడి కార్మికుడు మండల నాగరాజు మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు రైస్ మిల్లులో తరచూ జరుగుతూనే ఉన్నాయి. కానీ అధికారులు ఎలాంటి తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు రక్షణ కల్పించాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కార్మికులకు రక్షణ కల్పించాలి

పనిచేసే కార్మికులకు పటిష్ట రక్షణ కల్పించాలి. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నిఘాభద్రత ఏర్పాటు చేస్తున్నారు. కానీ కార్మికులకు ఎలాంటి భద్రత కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. యజమాన్యాలు ఇప్పటికైనా భద్రత కల్పించాలని మిర్యాలగూడ ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు జిల్లా యాదగిరి కోరారు.

ఉద్యమకారుల హామీలు అమలు చేయండి

అల్వాల్, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్) :

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 41వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించి, తగిన గౌరవం కల్పించాలని నాయకులు కోరారు. మంగళవారం దీక్షలో పి. శ్రీనివాస్ గౌడ్, సంపత్, సాయిరెడ్డి కూర్చోగా, పటోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, సంగమేశ్వర్, రమేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.



ప్రజా దర్బార్ ఎఫెక్ట్ - ప్రత్యేక కథనం

-ప్రజా దర్బార్ కథనాలకు స్పందన - గోసంరక్షణకు కదిలిన పంచాయతీలు -సబ్ హెడ్డింగ్: అక్రమ వధశాలలకు అడ్డుకట్ట వేస్తాం - తనిఖీలు ముమ్మరం

చర్ల / భద్రాద్రి అక్టోబర్ 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి)

- గోవుల సంరక్షణకు సమాజం కట్టుబడి ఉండాలి..
- అక్రమ వధశాలలకు అడ్డుకట్ట వేయాలి.. తనిఖీలు పెంచాలి..
- గో వధపై చట్టం ఉన్నా కఠిన చర్యలు అమలు ఎక్కడ..?


అంటూ అక్టోబర్ నెలలో ప్రజా దర్బార్ తెలుగు దినపత్రికలో వరుసగా వెలువడిన కథనాలకు చర్ల మండలంలో స్పందన మొదలైంది.మండలంలోని 26 గ్రామపంచాయతీలకు గాను ఇప్పటివరకు రెండు గ్రామపంచాయతీల నుండి అధికారిక స్పందన వచ్చింది.

స్పందించిన సర్పంచులు:

1) తేగడ గ్రామపంచాయతీ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ
2)ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రవికుమార్

ఇద్దరు సర్పంచులు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేస్తూ... "గోవులను వధించినా, గోమాంసం విక్రయించినా పంచాయతీ చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.తల్లి ప్రేమ, గోమాత ప్రేమ ఒక్కటే.గోవుల సంరక్షణ మనం దరి బాధ్యత" అని స్పష్టం చేశారు.తమ గ్రామ పరిధిలో తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా దర్బార్ కథనాల ప్రభావం..



గత కొన్ని నెలలుగా చర్ల మండలంలో అక్రమ గోమాంస విక్రయాలు పెరిగాయని, పలుచోట్ల అక్రమ వధశాలలు నిర్వహిస్తున్నారని ప్రజా దర్బార్ లో కథనాలు ప్రచురితమయ్యాయి.ఈ కథనాలను గమనించిన

అక్రమ వధశాలలకు అడ్డుకట్ట...తనిఖీలు పెంచాల్సిందే

లైసెన్సులు, ధృవపత్రాలు, పరిశుభ్రత పై నిరంతర తనిఖీలు అవసరం

చర్ల అక్టోబర్ 26 ప్రజా దర్బార్ పశువుల వధ,మాంసం విక్రయాలకు సంబం ధించిన వ్యవహారాల్లో చట్టబద్ధతతో పాటు ప్రజారోగ్యం,పరిశుభ్రత,జంతు సంక్షేమం కూడా కీలక అంశాలుగా మారుతున్నాయి.అందువల్ల అనుమతి లేని వధశాలలు,నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కేంద్రాలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.లైసెన్సు వ్యవస్థ పై నిఘా తెలంగాణ పశుసంవర్ధక శాఖ అధికారక సమాచారంలో తదితర చట్టాలు,నిబంధనలు అమల్లో ఉన్నట్లు పేర్కొంది. వధకు తరలించే పశువుల రవాణా సమయం లో నిబంధనలు పాటిస్తున్నారా..? అనసరమైన పత్రాలు ఉన్నాయా..? అంతమందుకు అనసర మైన హింస జరుగుతోందా. మాంసం విక్రయ కేంద్రాలపై తనిఖీల చట్టబద్ధ మైన అనుమతులు లేకుండా నిర్వహించే వధశాలల లేదా మాంసం విక్రయ కేంద్రాలపై స్థానిక సంస్థలు,పశుసంవర్ధక శాఖ,పోలీసు శాఖలు సమన్వయంతో దర్యలు తీసుకోవాలి. అవగా పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,ప్రజలో గ్ర ప్రమాదాలు కూడా పరిశీలించాలి.జిల్లా స్థాయిలో దీని,అక్రమ వధ, అక్రమ రవాణా,అనుమతి లేని వధశాలలు, నిబంధనలకు విరుద్ధమైన విక్రయ కేంద్రాలపై ఫిర్యాదులను పరిశీలించాలి ప్రజలు కోరుతున్నారు.చట్టం అమలు క్షేత్రస్థాయిలో బలవే తేనే గోవుల సంరక్షణ,అంతం సంక్షేమం,ప్రజలో గ్లం అనే మూడు అంశాలకు సమవిత రక్షణ లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

అక్రమ వధశాలలకు అడ్డుకట్ట...తనిఖీలు పెంచాలి

-లైసెన్సులు, ధృవపత్రాలు, పరిశుభ్రత పై నిరంతర తనిఖీలు అవసరం



చర్ల అక్టోబర్ 7 ప్రజా దర్బార్

పశువుల వధ,మాంసం విక్రయాలకు సంబంధించిన వ్యవహారాల్లో చట్టబద్ధతతో పాటు ప్రజారోగ్యం,పరిశుభ్రత,జంతు సంక్షేమం కూడా కీలక అంశాలుగా మారుతున్నాయి.అందువల్ల అనుమతి లేని వధశాలలు,నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కేంద్రా లపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.లైసెన్సు వ్యవస్థ పై నిఘా తెలంగాణ పశుసంవర్ధక శాఖ అధిక రిక సమాచారంలో తదితర చట్టాలు,నిబంధనలు అమల్లో ఉన్నట్లు పేర్కొంది.

రవాణాపైనా ప్రత్యేక దృష్టి....

వధకు తరలించే పశువుల రవాణా సమయం లో నిబంధనలు పాటిస్తున్నారా..? అనసరమైన పత్రాలు ఉన్నాయా..? జంతువులకు అనసర మైన హింస జరుగుతోందా..? అనే అంశాలను అధికారులు పరిశీ లించాలి.తెలంగాణ ప్రభు త్వం కూడా పశువుల అక్రమ రవాణా,వధకు తరలింపును నియంత్రించే దిశలో అంతర్యాధుల తనిఖీ కేంద్రాలు పాత్రను పేర్కొంది.మాంసం విక్రయ కేంద్రాలపై తనిఖీలు చట్టబద్ధ మైన అనుమతులు లేకుండా నిర్వహించే వధశాలలు లేదా మాంసం విక్రయ కేంద్రాలపై స్థానిక సంస్థలు,పశు సంవర్ధక శాఖ,పోలీసు సమ న్వయంతో చర్యలు తీసుకోవాలి.ఆహార పరిశుభ్ర త,వ్యర్థాల నిర్వహణ,ప్రజలో గ్ర ప్రమాదాలు కూడా పరిశీలించాలి.జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..? ప్రతి జిల్లాలో సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమ న్వయ కమిటీ ఏర్పాటు చేసి,అక్రమ వధ, అక్రమ రవాణా,అనుమతి లేని వధశాలలు, నిబంధనలకు విరుద్ధమైన విక్రయ కేంద్రాలపై ఫిర్యాదులను పరిశీ లించాలి ప్రజలు కోరుతున్నారు.చట్టం అమలు క్షేత్రస్థాయిలో బలవే తేనే గోవుల సంరక్షణ,అంత సంక్షేమం,ప్రజలో గ్లం అనే మూడు అంశాలకు సమ ధిక రక్షణ లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతు న్నారు.

ఇద్దరు సర్పంచులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పంచాయతీలలో నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శ మండలంగా చర్ల ...

ప్రస్తుతం ఇద్దరు సర్పంచులు మాత్రమే స్పందించారు. మిగిలిన 24 గ్రామ పంచాయ తీలు,అలాగే పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ కూడా ఇదే స్ఫూర్తితో స్పందిస్తే చర్ల మండలం రాష్ట్రాని కే ఆదర్శవంతంగా నిలుస్తుం దని గ్రామస్తులు, గోప్రేమికులు అభిప్రాయపడు తున్నారు.గోసంరక్షణ కేవలం ఒక వర్గం బాధ్యత కాదు, యావత్ సమాజం కట్టుబడి ఉండాల్సిన అంశమని, చట్టం ఉన్నా అమలులో చిత్తశుద్ధి అవసరమని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గో- మాంస,అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

తెగడ గ్రామపంచాయతీ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ..



చర్ల అక్టోబర్ 26 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ గ్రామ పంచాయతీ పరిధిలో గో-మాంసం మరియు పంది మాంసం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ గో-మాంసం విక్రయాలు జరుపుతున్న దుకాణదారుల్ని

హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ మాట్లాడుతూ తెగడ గ్రామం అంతియోదయ అన్న చర్చల ప్రజలు కదిపి మెలి జీవించే గ్రామము.మా గ్రామంలో గోమాత ను ప్రేమగా పూజిస్తామని గ్రామ పరిధిలో ఎవ ప్రైవా గోమాంసం లేదా పంది మాంసం అమ్మ కాలు జరిపినట్లు తేలితే,వారిపై పంచాయతీ చట్ట ప్రకారం అపరాధ విధించి రంతో పాటు, సంబంధిత ప్రభుత్వ శాఖలకు ఫిర్యాదు చేస్తా మని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.గ్రామ పరిధిలో మ్రపజల మనో భావాలను దెబ్బ తీసే చర్యల ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహిం చే లేమని అని స్పష్టం చేశారు. - చర్ల మండలం తెగడ గ్రామ పరిధిలో గోమాంసం, పంది మాంసం విక్రయాలు పూర్తిగా నిషేధం. నిబంధనలు అతిక్రమించి అమ్మకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు, భారీ జరిమానా,అమ్మకాలు జరిగినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పంచాయతీ కార్యాలయానికి తెలియజేయాలి.

గోవధ పై చట్టం ఉన్నా.. కఠిన అమలెక్కడ

-ప్రభుత్వం చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 05 ప్రజా దర్బార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గురువారం,ఆదివారాలలో గోవులను వధించి గో మాంసాన్ని బహిరంగ ప్రదాన రోడ్లు పక్కన దుకాణాలు ఏర్పాటు చేసి గో మాంసాన్ని కిలోలలో విక్రయిస్తు లక్షలాది రూపాయలు కూడగట్టుకుంటున్నారని ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.గోసంరక్షణ, పశు సంరక్షణ అంశాపై తెలంగాణలో చట్ట పరమైన నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, వాటి అమలు విషయంలో మరింత కట్టు దిట్టమైన పర్యవేక్షణ అవసరమనే అభిప్రా యాలు వ్యక్తమౌతున్నాయి.ముఖ్యంగా గోవధ కు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు వేగంగా స్పందించేలా స్పష్టమైన వ్యవస్థ ఉండా లని ప్రజలు కోరుతున్నారు.

1977 చట్టం ఏం చెబుతోంది

తెలంగాణ ప్రొహిబిషన్ అవ్ కౌ స్లాటర్ అండ్ యానిమల్ ప్రిజర్వేషన్ యాక్ట్,1977 ప్రకారం ఆవు లేదా ఆవుదూడను వధించడం,వధకు ప్రయత్నించడం నిషేధం.ఇతర జంతువుల వధకు సంబంధించి కూడా చట్టంలో సమగ్ర అధికారుల దృష్టమత్రం,నిర్దిష్ట ప్రదేశాల్లోనే వధ చేయడానికి నిబంధనలు ఉన్నాయి.నిబంధనలు ఉన్నా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.చట్టం ఉండటం మాత్రమే కాకుండా దాని అమలు చేయాలని నిరంతరం పర్య వేక్షించాలని అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.అనుమతి లేని వధశాలలు,నిబంధనలకు విరుద్ధంగా జరిగే వధ, అక్రమ రవాణా వంటి అంశాల పై సంబంధిత శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తుల మేరకు జిల్లా స్థాయిలో పశు సంవర్ధక శాఖ, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు,పోలీసు శాఖ తరతర విభాగాల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాని చట్ట విరుద్ధ కార్యకలాపాలపై వచ్చే ఫిర్యాదులను సమీదు చేసి, వాటిపై తీసుకున్న చర్యలను పారదర్శకంగా వెల్లడించే విధానం ఉందాలని ప్రజలు కోరుతున్నారు.గోవుల సంరక్షణలో పాటు చట్ట బద్ధమైన పశు నిర్వహణకు కూడా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొం దించి క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసర ం ఉందని ప్రజలు కోరుతున్నారు.

బహిరంగ ప్రదేశంలో అక్రమంగా ఏర్పాటు చేసిన కాత్మాలిక కటేలా (మెక్క స్తంభాలతో, షెడ్డుపై టీన్ కప్పుతో)

గో మాంసం బహిరంగంగా వేలాడదీయడం

– పరిసరాల్లో పర్యని మెక్క మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా, లైసెన్స్ లేని ప్రదేశంలో వధ జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గోవధ నిషేధ చట్టం సెక్షన్ 8 ఉల్లంఘనకు లైసెన్స్ లేని ప్రదేశంలో వధ చేయడమేదనే చట్టాలు చెబుతున్నాయి.తక్షణమే పశుసం వర్థక శాఖ, మున్సిపాలిటీ పంచాయతీ పోలీస్ శాఖ అధికారులు స్పందించి గో వధను నిర్మూలించి గోమాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు గో ప్రేమికులు కోరుతున్నారు.

సమాజం కట్టుబడి ఉండాల్సిన అంశమని, చట్టం ఉన్నా అమలులో చిత్తశుద్ధి అవసరమని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు.. ప్రస్తుత పంటను కాపాడాలి,యాసంగిలో వరి సాగు వద్దు.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి -భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూగర్భ జలమట్టాలు 3.5 మీటర్లు తగ్గాయి : జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి అక్టోబర్ 27 ప్రజా దర్బార్

ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వానాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని,రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని,నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్,ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎల్‌నినో పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత, వ్యవసాయం, తాగునీటి సరఫరా, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని పరిస్థితు లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించా రు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులు, మండలాల వారీగా భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులతో పాటు రానున్న రోజుల్లో నీటి లభ్యతపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వానా కాలం పంటను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా రెండో పంట సాగు చేస్తే రైతులు నష్టపో యే ప్రమాదం ఉందని తెలిపారు.రాబోయే యాసంగి సీజన్‌లో సాగునీటి లభ్యత పరిమితంగా ఉండే అవకా శం ఉన్నందున రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు దూరంగా ఉండాలని మంత్రి సూచిం చారు.పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఇతర తక్కువ



నీటితో పండే పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబా టులో ఉంచాలని ఆదేశించారు.ఉద్యాన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు బిందు సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులను ప్రోత్స హించాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు.కిన్నెరసాని జలాలను యాసంగి పంటలకు విడుదల చేయకుండా తాగునీటి అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువల్లో సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేసు కునేలా చర్యలు చేపట్టాలని,పాలేరు రిజర్వాయర్‌ను మూడు జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగ పడేలా నీటి నిల్వలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ సమీపంలో ఇసుక బస్తాలతో అడ్డుకట్టను పెంచి సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు చేపడుతున్న చర్యల ను సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు.మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూడాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నీటి సరఫరాను నిర్వహించాలని మం త్రి ఆదేశించారు.వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముంద స్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.నీటి సరఫ రాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయం గా ఉపయోగించేందుకు గ్రామాల్లో పాత తాగునీటి పథకాలను పునరుద్ధరించాలని,అవసరమైన ప్రాంతా ల్లో బోర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తాగునీటిని ఇతర అవసరాలకు వృథా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామాల్లో ఇంకుడు గుంతలు, బోరు రీచార్జి గుంతలు, వ్యవసాయ కుంటలు వంటి నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. వీబీ-జీ రామ్‌జీ పథకం కింద అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగిస్తూ భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వేసవిలో పశుగ్రాసం కొరత ఏర్పడకుండా పచ్చిగడ్డి పెంపకాన్ని ప్రోత్సహించాలని, అవసరమైన ప్రాంతాల్లో పశువుల కు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు.పత్తి, ధాన్యం కొనుగోళ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు పంటల విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్, సిండికేట్ల ఏర్పాటును అరికట్టాలని సూచించారు. విద్యుత్ పొదుపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని,వ్యవసా య విద్యుత్‌ను సమర్థంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు,గురుకులాలు, ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడు తూ.గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలమట్టాలు సుమారు 3.5 మీటర్లు తగ్గినట్లు వివరించారు. భూగర్భ జలాలు మరింత తగ్గకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వనరుల వినియోగంపై పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. వానాకాలం పంటల సాగులో భాగంగా జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ నీటితో పండే పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నా మని, భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించేందుకు కొత్తగా బోర్లు వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు.జిల్లాలో రానున్న ఆరు నెలల పాటు తాగునీటి సరఫరాకు అవసరమైన నీరు అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. రానున్న వేసవి పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తు న్నామని, ప్రత్యామ్నాయ తాగునీటి వనరులను సిద్ధం గా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు.నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు,ప్రత్యా మ్నాయ పంటల సాగుపై సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ గత నంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపా తం నమోదైందని,జిల్లాలోని 10 మండలాల్లో తీవ్ర కరువు,మరో 7 మండలాల్లో సాధారణ కరువు వరి స్థితులు ఉన్నాయని వివరించారు.భూగర్భ జల మ ట్టాలు సుమారు రెండు మీటర్లు తగ్గినట్లు తెలిపారు. రాబోయే యాసంగి సీజన్‌లో సాగునీటి లభ్యత పరిమి తంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యా మ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపడు తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, ఉమ్మ డి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సమాచారం లేకుండానే సర్వే:

-కాళేశ్వరంలో రైతుల ఆగ్రహం



కాళేశ్వరం,అక్టోబర్ 27,ప్రజాదర్బార్:

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో అష్టతీర్థాలతో గోదావరి నదిని ఆనుకోని ఘాట్ల ఏర్పాటు, రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే మంగళవారం రోజున సర్వే చేపట్టారని రైతులు ఆరోపిస్తున్నారు. తమ పట్టా భూముల్లో అధికారులు హఠాత్తుగా సర్వే పరికరాలతో వచ్చి కొలతలు వేయడంతో రైతులు అయోమయానికి గురయ్యారు. తమకు నోటీసు ఇవ్వకుండా, సంప్రదించకుండా ఎలా సర్వే చేస్తారని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, కానీ తమ భూముల విషయంలో ముందస్తుగా సమాచారం ఇచ్చి, పరిహారం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తీరు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

వృద్ధురాలి మృతికి సంతాపం



ములుగు,అక్టోబర్ 27(ప్రజాదర్బార్):

ములుగు పట్టణంలోని గొల్లవాడకు చెందిన జక్కుల ఓదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వృద్ధురాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా నాయకులు లక్కీ, యూత్ కాంగ్రెస్ ప్రతినిధి బొమ్మగాని ప్రభు, జక్కుల రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి



ఆళ్లపల్లి: మండలంలోని మర్కోడు గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఉదయం 10 గంటల సమయంలో కల్లు తీసేందుకు తాటిచెట్టుపైకి ఎక్కిన గీత కార్మికుడు కోతి యాదగిరి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. యాదగిరి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బీజేపీ గెలిచిందని ఆర్ వోబీపై నిర్లక్ష్యమా...

- అవసరమైతే అసెంబ్లీలో ధర్నా చేస్తా - మాధవ్ నగర్ ధర్నాలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజం

నిజాంబాద్ అక్టోబర్ 27: ప్రజా దర్బార్ ప్రతినిధి:

అర్బన్ లో బీజేపీ గెలిచిందని మాధవ్ నగర్ ఆర్ఓబిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. నగర శివారులోని మాధవనగర్ ఆర్ వోబీ పనుల జాప్యంపై మంగళవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను ఇక్కడకి ఎమ్మెల్యేగా కాదని, మీలో ఒకడిగా మీ బాధను పంచుకోవడానికి వచ్చానన్నారు. ఈ మాధవ్ నగర్ గేటుతో నరకయాతన పడాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రోడ్డు మీదుగా అన్ని రకాల వాహనాలు సుమారు 4 నుంచి 5 వేల వరకు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు. అలాగే ప్రతిరోజు 24 గంటల్లో 58 రైళ్ల రాకపోకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రతిసారి 15 నుంచి 20 నిమిషాల



వరకు గేటు పడటం, భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ప్రధానంగా ఈ సమస్యతో స్కూల్ పిల్లలు స్కూల్ కి లేట్... కూలీలు పనికి లేట్..రోగులు హాస్పిటల్ కి లేట్... ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగానికి లేట్... చివరికి శవాలు కూడా స్మశానానికి లేట్ గా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఎంపీ ధర్మపురి అరవింద్ ఆర్ వోబీ కొరకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కేంద్ర నిధులు మంజూరు



చేయించారన్నారు. రైల్వే శాఖ తనవంతు పని పూర్తి చేసిందని, మరి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మాధవ్ నగర్ ఆర్ఓబిపై ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గత ఏడాది కలిస్తే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదే

తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏనుగుతల యాదగిరి

- సంఘం అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తా:ఏనుగుతల యాదగిరి



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:

తెలంగాణ కుమ్మర్ల సంఘం (రిజిస్టర్డ్ నెం. 1355/2007) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమించిన రాష్ట్ర కమిటీకి ఏనుగుతల యాదగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్‌కు,రాష్ట్ర నాయకులు చేతరాజు వెంకటేశ్వర,కోడూరు చంద్రయ్య,సముద్రాల యాదగిరి,నిలిగొండ లక్ష్మణ్‌లకు, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ సంఘం ఆశయాలు,లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని యాదగిరి పేర్కొన్నారు.తెలంగాణలోని కుమ్మర్ల సామాజిక,ఆర్థిక, విద్యా,రాజకీయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.కుమ్మర్ల సమస్యల పరిష్కారం,హక్కుల సాధనతో పాటు యువతలో ఐక్యతను పెంపొందించేందుకు నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు.రాష్ట్ర,జిల్లా కమిటీ నాయకులు, యువత,సంఘం శ్రేయోభిలాషులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.కుమ్మర్ల సంక్షేమమే లక్ష్యంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్‌తో పాటు రాష్ట్ర నాయకులకు,కమిటీ సభ్యులందరికీ ఏనుగుతల యాదగిరి మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఖానాపూర్‌లో పోలీసుల బైక్ ర్యాలీ

-జెండా ఊపి ప్రారంభించిన సీఐ సత్యనారాయణ



ఖానాపూర్, అక్టోబర్ 27(ప్రజా దర్బార్)

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఖానాపూర్‌లో పోలీసుల బైక్ ర్యాలీ నిర్వహించారు. ఖానాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీని సీఐ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కొమురం భీం చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తుచేయడం, పోలీసు శాఖ సేవలపై అవగాహన కల్పించడం ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువ కావడంతో పాటు ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ ర్యాలీలో ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది హెల్మెట్లు ధరించి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాహుల్, సాయి కుమార్, సాయి కిరణ్, హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్

-"జల్, జంగల్, జమీన్" నినాదం ఆదివాసీల హక్కుల పోరాటానికి స్ఫూర్తి



తాటి బుచ్చన్నగూడెం, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్):

ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా నిలిచిన విప్లవ వీరుడు కొమరం భీమ్ త్యాగం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివాసీల భూమి, అడవి, జీవన హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని తాటి బుచ్చన్నగూడెం గ్రామంలో అన్నపురెడ్డిపల్లి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుంజా వెంకటేశ్ దొర ఆధ్వర్యంలో నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాన్ని, ఆదివాసీ సమాజానికి అందించిన స్ఫూర్తిని స్మరించుకున్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలపై జరుగుతున్న దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కొమరం భీమ్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారని వక్తలు గుర్తుచేశారు. "జల్, జంగల్, జమీన్" అనే నినాదంతో ఆదివాసీలకు నీరు, అడవి, భూమిపై హక్కులు ఉండాలని నినదించి, గోండు జాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడని పేర్కొన్నారు. జోడేఘాట్ అడవులను కేంద్రంగా చేసుకుని సాగించిన ఆయన పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు.ఆదివాసీల కన్నీళ్లు తుడవాలని, వారి భూములను కాపాడాలని, తమ హక్కుల కోసం వారు తలవంచకుండా జీవించాలని పోరాడిన కొమరం భీమ్ 1940 అక్టోబర్ 27న నిజాం సైన్యం చేతిలో అమరుడయ్యారని తెలిపారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన నినాదం నేటికీ ఆదివాసీల గుండెల్లో సజీవంగా ఉందని భావోద్వేగంగా పేర్కొన్నారు.కొమరం భీమ్‌ను స్మరించుకోవడం అంటే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేయడమే కాదు.. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం. ఆదివాసీల హక్కులకు భంగం కలగకుండా చూడటం, వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో వారు అభివృద్ధి చెందేలా కృషి చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని వక్తలు అన్నారు.అడవి బిడ్డల ఆత్మగౌరవం నిలబడినప్పుడే కొమరం భీమ్ పోరాటానికి నిజమైన గౌరవం దక్కుతుందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

రైతుల భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజా దర్బార్):

రైతులను సమన్వయం చేసుకుంటూ భూముల రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం కుంటాల మండలం రాజాపూర్ తాండలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో చేపడుతున్న సర్వే పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే ప్రక్రియలో రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. సర్వే సమయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రీ-సర్వే పనులను మరింత సులభతరం చేసి వేగవంతం చేసేందుకు త్వరలో అదనంగా ఆధునిక సర్వే పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సర్వే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

ఖానాపూర్‌లో నూతన ఫైర్‌స్టేషన్‌కు భూమిపూజ

-రూ.2 కోట్లతో భవన నిర్మాణం : శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్





ఖానాపూర్, అక్టోబర్ 27(ప్రజా దర్బార్)

ఖానాపూర్ పట్టణ శివారులోని కొమురం భీం చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించనున్న ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖానాపూర్‌లో రూ.2 కోట్ల వ్యయంతో ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అగ్నిమాపక శాఖ కీలకమని పేర్కొన్నారు. నూతన ఫైర్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. ఖానాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఈ ఫైర్‌స్టేషన్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకం మౌనిక, వైస్ చైర్మన్ సోయాబ్, కౌన్సిలర్లు రాజురా సత్యం, నిమ్మల రమేష్, తుడసం ఇందిర, గుమ్ముల ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తోట సత్యం, మజీద్, గొర్రె గంగాధర్, కావాలి సంతోష్, జన్నారపు శంకర్, పుప్పాల శంకర్, దయానంద్, సచిన్, డీఎఫ్ఓ మామిడి భగవాన్ రెడ్డి, ఖానాపూర్ ఎస్ఎఫ్ఓ బి. శ్రీనివాస్‌తో పాటు ఫైర్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి

-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





తొర్రూరు ఆర్.సి ఇంచార్జ్ ఎన్ పుష్ప మహబూబాబాద్ అక్టోబర్ 27 (ప్రజాదర్బార్):

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సహాయం, పింఛన్ల పెంపు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఆయా హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. రైతులకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి చూపాలని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సాగు ఖర్చులు పెరిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఆశలను నీరుగార్చకుండా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హితవు పలికారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, పేద కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు యువతకు భరోసా ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు పలకాలని ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై ప్రజలకు వివరించాలని, బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీల అమలుపై స్పష్టమైన వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై సమాధానం చెప్పేలా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తుందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్టభద్రులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట మండలంలో డీఆర్డీఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన

వీబీజీ రాంజీ పనులు, పింఛన్ల వెరిఫికేషన్, జల సంరక్షణ పనుల పరిశీలన





మోమిన్‌పేట అక్టోబర్ 27 ప్రజాదర్బార్.

మోమిన్‌పేట మండల పరిధిలోని చక్రంపల్లి, దేవరంపల్లి, రాళ్లగుడిపల్లి, కేసారం, సైదల్‌పూర్ గ్రామాల్లో డీఆర్డీఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపడుతున్న వివిజీ రాంజీ పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే పింఛన్ల వెరిఫికేషన్, జల సంరక్షణ పనులు, ఎలినినో ప్రభావానికి సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారగ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల వెరిఫికేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జల సంరక్షణ పనుల అమలు తీరును పరిశీలిస్తూ, నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ పర్యటనలో ఎంపీడీఓ సృజన సాహిత్య,ఏపీఓ శంకర్,ఎపియం మధు, పాల్గొని గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలను డీఆర్డీఓకు వివరించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మునుగోడులో ఓటరు జాబితాను పరిశీలించిన దేవసేన

మునుగోడు అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)

ఓటర్ జాబితా జిల్లా పరిశీరకురాలు కళాశాల మరియు సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన మంగళవారం మునుగోడులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 171 వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడి సిబ్బంది నిర్వహిస్తున్న ప్రక్రియను సమీక్షించారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకతతో సవరణలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ప్రజల నుండి వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత కీలకమని కచ్చితంగా ఓటరు జాబితా తయారీకి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో పరిస్థితులపై అప్రమత్తంగా ఉండి సాగు , తాగునీటి సరఫరా పై ముందస్తు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ - గోదావరి పుష్కరాలు--2027 పనులు వెంటనే ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలి

- యాసంగిలో వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్



జగిత్యాల, ప్రతినిధి అక్టోబర్ 27: (ప్రజా దర్బార్)ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యాసంగి సాగు, తాగునీటి సరఫరా, భూగర్భ జలాల సంరక్షణపై అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం, ఖరీఫ్ పంటల పరిస్థితి, యాసంగి సాగు ప్రణాళిక, ఉద్యాన పంటలు, తాగునీటి సరఫరా, పశుగ్రాసం, ప్రజారోగ్యం, గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జూన్ 1 నుంచి అక్టోబర్ 26 వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 3,794.8 మి.మీ. కాగా, వాస్తవంగా 2,982.1 మి.మీ. వర్షపాతం నమోదైందని అధికారులు వివరించారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 21 శాతం లోటు నమోదైందని, గత ఏడాదితో పోలిస్తే వర్షపాతం 30 శాతం తక్కువగా ఉందని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 27 శాతం, కోరుట్లలో 22 శాతం, మేడిపల్లిలో 22 శాతం, మల్లాపూర్‌లో 15 శాతం వర్షపాతం లోటు నమోదైనట్లు వివరించారు.జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 1,03,845 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, అందులో 72,210 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. వరి పంటలో 455 ఎకరాల్లో నీటి ఒత్తిడి ఏర్పడగా, 101 ఎకరాల్లో పంట ఎండిపోయిందని, అందులో కోరుట్ల మండలంలోనే 80 ఎకరాలు ఉన్నాయని వివరించారు.ఎల్‌నినో పరిస్థితుల కారణంగా యాసంగిలో వరి సాగును గణనీయంగా తగ్గించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గత యాసంగిలో సుమారు 70,229 ఎకరాల్లో వరి సాగు చేయగా, ఈసారి 29,918 ఎకరాలకు తగ్గించాలని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేలా క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గత యాసంగిలో 21,693 ఎకరాల్లో సాగైన మొక్కజొన్నను ఈసారి 29,276 ఎకరాలకు పెంచాలని అంచనా వేసినట్లు తెలిపారు. గత ఏడాది మొత్తం యాసంగి సాగు విస్తీర్ణం 93,218 ఎకరాలు కాగా, ఈసారి 62,904 ఎకరాలకు తగ్గే అవకాశం ఉందని వివరించారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని పంటల ప్రణాళిక రూపొందించాలని, నీటి అవసరం తక్కువగా ఉండే పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.పంటల వైవిధ్యీకరణకు ఇదే సరైన సమయమని, రైతులు వరి సాగుపై ఆధారపడకుండా ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, ఇతర తక్కువ నీటితో సాగు చేయగల పంటల వైపు మళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వ్యవసాయ బోర్ల పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.యాసంగిలో రెండో పంటగా వరి సాగు చేయవద్దనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల పరిస్థితి, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను రైతులకు వివరించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహంయాసంగిలో జిల్లాలో సుమారు 377 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు చేపట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో 495 మంది రైతులు మొత్తం 1,253 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, 783.8 ఎకరాల్లో సూక్ష్మ సేద్య పరికరాల ఏర్పాటు పూర్తయినట్లు వివరించారు.ఎల్‌నినో పరిస్థితుల్లో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, అర్హులైన రైతులకు అందుబాటులో ఉన్న పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని ఆదేశించారు. తక్కువ నీటితో పండే ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టిజిల్లాలో 246 చిన్న నీటి వనరుల మొత్తం సామర్థ్యం 2,412 ఎంసీఎఫ్‌టీ కాగా, ప్రస్తుతం 1,116 ఎంసీఎఫ్‌టీ నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. ఇది మొత్తం సామర్థ్యంలో 46 శాతమని తెలిపారు. కోరుట్ల ప్రాంతంలో భూగర్భ జలమట్టం గత 11 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత దిగువకు చేరిందని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న 6 నెలల పాటు కొత్త బోర్లు వేయకుండా కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలాలను సంరక్షించేందుకు ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వీబీ–జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, ఇతర నీటి సంరక్షణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి నిల్వలు పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, చేపట్టిన పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

పశువులకు మేత కొరత రాకుండా చూడాలి

జిల్లాలో 180 రోజుల అవసరాలకు 0.491 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరం కాగా, ప్రస్తుతం 1.158 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉందని అధికారులు వివరించారు.పశువులకు మేత, తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పనిచేయని పశువుల నీటి తొట్టెలను గుర్తించి మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న పశుగ్రాసాన్ని సక్రమంగా వినియోగించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

మిషన్ భగీరథ సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించాలి

జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 20,260 కిలోలీటర్ల తాగునీరు అవసరం కాగా, ప్రస్తుతం 12,900 కిలోలీటర్లు మాత్రమే సరఫరా అవుతోందని అధికారులు వివరించారు. రోజుకు 7,360 కిలోలీటర్ల తాగునీటి కొరత ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా మేడిపల్లి, మల్లాపూర్ మండలాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.మిషన్ భగీరథ పైప్‌లైన్ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేసి విడుదల చేసినందున, రానున్న 45 రోజుల్లోగా పరిస్థితి మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, నీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు.కోరుట్ల, మేడిపల్లి మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యామ్నాయ బోర్లు, చేతిపంపులు, ట్యాంకర్ల ద్వారా అవసరమైన ప్రాంతాలకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి సరఫరాకు సంబంధించి స్పష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని రూపొందించి, దాని ప్రకారం సరఫరా జరిగేలా చూడాలని తెలిపారు.స్థానిక నీటి వనరులు కూడా క్రమంగా తగ్గిపోతున్నాయని, భవిష్యత్తులో మిషన్ భగీరథ నీటిపై మరింత ఆధారపడాల్సిన పరిస్థితి రావచ్చని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలకు సరిపడా తాగునీరు అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పైప్‌లైన్ లీకేజీలు అరికట్టాలని, మున్సిపాలిటీల్లో పెండింగ్ తాగునీటి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

ప్రజారోగ్యంపై అప్రమత్తంగా ఉండాలిజిల్లాలో 4 డెంగ్యూ, 1 మలేరియా కేసు నమోదైనట్లు అధికారులు వివరించారు. కోరుట్ల ఏరియా ఆసుపత్రి, మేడిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో జ్వరాలు, వడదెబ్బ బాధితులకు అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.వైద్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని, జ్వరాలపై పర్యవేక్షణ పెంచాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలు -- 2027కు 38 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం

గోదావరి పుష్కరాలు--2027కు కోరుట్ల నియోజకవర్గ పరిధిలో సుమారు 38 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. 2015 పుష్కరాల సమయంలో ఈ ప్రాంతానికి 9.45 లక్షల మంది భక్తులు రాగా, 2027లో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు.మల్లాపూర్ మండలానికి 2015లో 1.25 లక్షల మంది భక్తులు రాగా, 2027లో 15 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇబ్రహీంపట్నం మండలానికి 2015లో 8.20 లక్షల మంది భక్తులు రాగా, 2027లో 23 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు.మల్లాపూర్ మండలంలో వి.వి. రావుపేట, వల్లోండ, మొగిలిపేట, ఓబులాపూర్, కొత్త ధర్మారంపల్లి, పాత ధర్మారంపల్లి గ్రామాల్లో పుష్కర ఘాట్ల ఏర్పాట్లను ప్రతిపాదించారు. ఇబ్రహీంపట్నం మండలంలో కోమటికొండాపూర్, ఎర్రదండి, ములరాంపూర్, బర్తీపూర్, వేములకుర్తి, రత్నాలమడుగు (వేములకుర్తి), ఫకీర్ కొండాపూర్, యమాపూర్ (బొక్కల మడుగు) గ్రామాల్లో పుష్కర ఘాట్లకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టాలని ప్రణాళిక రూపొందించారు.

పుష్కరాల పనులకు రూ. 226.41 కోట్ల ప్రతిపాదన

గోదావరి పుష్కరాల కోసం మొత్తం రూ. 226.41 కోట్ల అంచనా వ్యయంతో వివిధ పనులను ప్రతిపాదించినట్లు అధికారులు వివరించారు. ఇందులో మొదటి ప్రాధాన్యత పనులకు రూ. 206.42 కోట్లు, రెండో, మూడో ప్రాధాన్యత పనులకు రూ. 19.99 కోట్లు ప్రతిపాదించారు.మొదటి ప్రాధాన్యత పనుల్లో దేవాదాయ శాఖకు రూ. 20 కోట్లు, నీటిపారుదల శాఖకు రూ. 38. 39 కోట్లు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి రూ. 43.55 కోట్లు, ప్రజారోగ్య శాఖకు రూ. 15 కోట్లు, ధర్మపురి మున్సిపాలిటీ తాగునీరు, పారిశుధ్య పనులకు రూ. 2 కోట్లు, పర్యాటక శాఖకు రూ. 1 కోటి, రోడ్లు--భవనాల శాఖ రహదారుల పనులకు రూ. 80 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 6 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.టైర్ 2, 3 ప్రాధాన్యత పనుల్లో నీటిపారుదల శాఖకు రూ. 11.99 కోట్లు, పంచాయతీరాజ్ రహదారులకు రూ. 5 కోట్లు, రోడ్లు--భవనాల శాఖ రహదారులకు రూ. 3 కోట్లు ప్రతిపాదించినట్లు వివరించారు.విద్యుత్ శాఖకు సంబంధించి 32 పనులకు రూ. 7.67 కోట్ల అంచనా వ్యయం ఉండగా, రెండో ప్రాధాన్యతలో రూ. 2.09 కోట్ల పనులకు మాత్రమే అనుమతులు వచ్చాయని, మిగిలిన రూ. 5.58 కోట్ల పనులకు అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.పుష్కరాల కోసం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,051 మంది, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1,440 మంది చొప్పున మొత్తం 2,491 మంది పోలీసు సిబ్బంది అవసరమని ప్రతిపాదించినట్లు వివరించారు.

మంజూరైన పుష్కరాల పనులను వెంటనే ప్రారంభించాలి

గోదావరి పుష్కరాల కోసం మంజూరైన పనుల్లో కాంట్రాక్టర్ల ఎంపిక, టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే సంబంధిత అధికారులు, ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో రోడ్లు, వంతెనలకు సంబంధించిన పనుల వివరాలను ఖరారు చేసిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, మంజూరైన పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని రహదారులు, వంతెనలు, ఘాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత వంటి అంశాలకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. అన్ని పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం మార్కెట్‌లో పంటలకు మంచి ధరలు లభిస్తున్నప్పటికీ, రానున్న కొన్ని వారాల్లో పంట దిగుబడులు మార్కెట్‌కు ఎక్కువగా వచ్చినప్పుడు ధరలు తగ్గే అవకాశం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం లేకపోయినా, పంటలు మార్కెట్‌కు ఎక్కువగా వచ్చే సమయానికి ప్రభుత్వ కొనుగోళ్లు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.రైతులకు కనీస మద్దతు ధర లభించేలా అవసరమైన సమయంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని అన్నారు. పంటలు అధికంగా మార్కెట్‌కు వచ్చినప్పుడు కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోతే వ్యాపారులు ధరల విషయంలో రైతులను ప్రభావితం చేసే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, రైతుల ప్రయోజనాలను కాపాడేలా కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేపట్టేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఎల్‌నినో పరిస్థితులు, నీటి లభ్యత, యాసంగి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్ అన్నారు. రెండో పంటగా వరి సాగు చేయకూడనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు తాగునీటి సరఫరా, నీటి సంరక్షణ, పుష్కరాల పనులు, ప్రభుత్వ కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ, ఆర్.డి.ఓ. జీవాకర్ రెడ్డి , సంబంధిత అగ్రికల్చరల్ , హార్టికల్చర్, విద్యుత్, ఇరిగేషన్, వెటర్నరీ, మిషన్ భగీరథ, గ్రౌండ్ వాటర్, డీఆర్డిఏ, మున్సిపల్, పీఆర్, ఆర్‌డబి శాఖల జిల్లా , డివిజనల్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- పెరిగిన బెడ్లకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలి.. వేతనాలు పెంచి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి



ఖమ్మం, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్):ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంతో పాటు, ఆసుపత్రిలో పెరిగిన పడకలకు తగిన సంఖ్యలో కార్మికులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ, టీయూసీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య విద్యా సంచాలకుల అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు అందించే వైద్య సేవల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఆసుపత్రిలో పడకల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచకపోవడంతో ఉన్న సిబ్బందిపై పని భారం పెరుగుతోందని వివరించారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు తక్షణమే అదనపు కార్మికులను నియమించాలని కోరారు.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో, ప్రస్తుతం అందుతున్న వేతనాలతో కుటుంబాలను పోషించడం కార్మికులకు భారంగా మారిందని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించి, కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి సేవలకు నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.అధికారులు తక్షణమే స్పందించాలి్ర పభుత్వ ఆసుపత్రిలో రోగుల సంఖ్య, పడకల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులపై పని భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. వినతిపత్రం అందజేసిన అనంతరం సమస్యల పరిష్కారంపై అధికారులు స్పందించి, తమకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంబేద్కర్, విజయమ్మ, వెంకట రమణ, రాములమ్మ, రాజశేఖర్ రెడ్డి, సుజాత, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రజాజా దర్బార్) : ప్రభుత్వాలకు, పౌరులకు సాంకేతిక సేవలు అందిస్తున్న బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ నిర్వహణలో కొత్తగూడెంలో అత్యాధునిక ఆధార్ సేవా కేంద్రం(ఎ.ఎస్.కె)ను జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అంకిత్ ఐఎఎస్ ఇతర ప్రముఖులతో కలిసి ప్రారంభించినట్లు బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేంద్రంలో నాలుగు ఆధార్ కిట్ల ద్వారా కొత్త నమోదు, పేరు, చిరునామా, పుట్టిన తేదీ సవరణలు, బయోమెట్రిక్ వివరాల నవీకరణ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోజుకు 200 నుంచి 250 మందికి సేవలు అందించే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో వీల్‌చైర్, దివ్యాంగులకు అనుకూలమైన మరుగుదొడ్లు, నిరీక్షణ ప్రాంతం, టోకెన్ వ్యవస్థ, తాగునీరు, ఏసీ తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం, సందేహాల నివృత్తికి కూడా ప్రత్యేక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

మంజూరైన రోడ్ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్) వనపర్తి: జిల్లాలో ఇప్పటికే మంజూరైన ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి రోడ్ల పనులపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి నుంచి పెబ్బేరు, పానగల్, పెద్దమందడి, బైపాస్ రోడ్డు, హ్యాం రోడ్ల పెండింగ్ కారణాలపై చర్చించారు. పెద్దమందడి, మంగంపల్లి రోడ్డు పనులు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినా ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడంపై ప్రశ్నించగా విద్యుత్ స్తంభాలు, మిషన్ భగీరథ పైపులైన్ అడ్డంకిగా ఉన్నాయని కాంట్రాక్టర్ తెలిపారు. వారం రోజుల్లో సంయుక్త సర్వే చేసి అడ్డంకులు తొలగించి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బైపాస్ రోడ్డుకు అటవీ భూమి సమస్యను పరిష్కరించాలని, పెబ్బేరు, బుద్దారం, పానగల్ రోడ్ల విస్తరణకు ఆక్రమణలు తొలగించి టీడీఆర్ అమలు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రానున్న వేసవిలో తాగునీటి, విద్యుత్ సమస్యలు రాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన మోటార్లు, సామగ్రి సిద్ధం చేసుకోవాలని, పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అటవీ అధికారి నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్లు మాధవి, శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, విద్యుత్ శాఖ ఎస్ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమంపై అవగాహన అవసరం



హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రజా దర్బార్) : భారత్‌లో పెంపుడు జంతువులను దత్తత తీసుకోని యజమానుల్లో 25 శాతం మంది సరైన మార్గదర్శకత్వం లభిస్తే దత్తతకు సిద్ధంగా ఉన్నారని మార్స్ సర్వే వెల్లడించిందని మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ స్యాగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మార్స్ ఫ్యాక్టరీలో ఆస్రా, బ్లూ క్రాస్ హైదరాబాద్ సహకారంతో గ్లోబల్ అడాప్షన్ వీకెండ్ నిర్వహించగా, ఓ ఉద్యోగి కుక్కపిల్లను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. 2,000 మందిపై నిర్వహించిన సర్వేలో జంతువుల వైద్య చరిత్ర, ప్రవర్తనపై సందేహాలు ప్రధాన అడ్డంకులుగా గుర్తించినట్లు తెలిపారు. జంతు సంక్షేమంపై అవగాహన అవసరమని తెలిపారు. వాల్థమ్ పెట్‌కేర్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ నిపుణుల సహకారంతో మార్స్ ఆన్‌లైన్ అడాప్షన్ హబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. 2026లో ఈ కార్యక్రమాన్ని 30కి పైగా దేశాలకు విస్తరించిందని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరతకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- ఫామ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని పంటలను కాపాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 27: (ప్రజా దర్బార్)రానున్న ఆరు నెలల్లో ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున నీటి సంరక్షణకు రైతులు, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ఫామ్ పాండ్లలో నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో పంటలకు నీటి ఎద్దడి లేకుండా కొంతమేర రక్షణ పొందవచ్చని తెలిపారు.మంగళవారం కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో ఓ రైతు తన మామిడి తోటలో ఏర్పాటు చేస్తున్న ఫామ్ పాండ్‌ను కలెక్టర్ పరిశీలించారు. కోరుట్ల మండల పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాల వ్యవసాయ భూములకు నీటి లభ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో 75 ఫామ్ పాండ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 12 పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో సుమారు రెండు గుంటల విస్తీర్ణంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసుకుంటే నీటి కొరత సమయంలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిరుజల్లుల రూపంలో కురిసే వర్షపు నీటిని సైతం నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలు తగ్గినప్పుడు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు పంటలకు కొంతమేర నీటిని అందించవచ్చని వివరించారు.ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) నుంచి సాగునీరు అందే అవకాశం లేనందున రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వరి, చెరకు వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నీటి కొరత ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించారు ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల మరుగుదొడ్లు, బోరు, అంగన్‌వాడీ కేంద్రం, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, భోజనం తయారీలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వింత వ్యాధితో వీధి కుక్కలు..!

- పట్టించుకోకపోతే ప్రమాదమే.. ప్రజల్లో ఆందోళన!,





జగిత్యాల ప్రతినిధిఅక్టోబర్ 27 ప్రజా దర్బార్):జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పలు కాలనీల్లో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకినట్లు కనిపిస్తుండటంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఏకలవ్య నగర్, సాయిరాం కాలనీతో పాటు ఇతర కాలనీల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వీధి కుక్కలు ఇళ్ల మధ్య సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.కుక్కల అనారోగ్యంతో ప్రజలకు ఇబ్బందులుకాలనీల్లో అనారోగ్యంతో ఉన్న వీధి కుక్కలు తిరుగుతుండటంతో ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ కుక్కలకు సోకిన వ్యాధి ఏమిటో సంబంధిత అధికారులు గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వ్యాధి ఇతర కుక్కలకు వ్యాపించే అవకాశం ఉందేమోనన్న సందేహాలు కూడా ప్రజల్లో వ్యక్తమవ ుతున్నాయి.అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తిమెట్‌పల్లి పట్టణం లోని సంబంధిత కాలనీల్లో పర్యటించి అనారోగ్యంతో ఉన్న వీధి కుక్కలను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. పశువైద్యాధికారులతో పరీక్షలు నిర్వహించి, వ్యాధి స్వభావాన్ని నిర్ధారించడంతో పాటు అవసరమైన చికిత్స, టీకాలు, నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వీధి కుక్కల ఆరోగ్యాన్ని కాపాడేలా సంబంధిత మున్సిపల్, పశువైద్య శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

వైభవంగా 100 వ హనుమాన్ చాలీసా పారాయణం



దండేపల్లి,అక్టోబర్ 27(ప్రజా దర్బార్) : దండేపల్లిమండలంలోని మాదాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం నాటికి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం విజయవంతంగా 100 వారాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వండుగ వాతావరణం నెలకొంది.?గత 100 వారాలుగా ప్రతి వారం క్రమం తప్పకుండా భక్తులందరూ ఒక చోటికి చేరి హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. 100వ వారం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆంజనేయ స్వామివారిని శోభాయమానంగా అలంకరించి, భక్తులు సమూహంగా చాలీసా పారాయణం చేస్తూ హనుమన్నామ స్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.?ఈ సందర్భంగా గ్రామ భక్తులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజలందరి ఆయురారోగ్యాలు, శాంతిసౌఖ్యాల కోసమే ఈ చాలీసా పారాయణం చేపట్టినట్లు తెలిపారు. నిరంతరాయంగా 100 వారాల పాటు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం దిగ్విజయంగా సాగడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన భక్తులందరికీ అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు,మహిళలు, యువకులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు


విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన

- జైపూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



జైపూర్, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జైపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల విధులు, స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యలపై అవగాహన పొందారు. జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ డెస్క్, మహిళా హెల్ప్ డెస్క్, కేసుల నమోదు విధానం, లాకప్ గదుల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు.మహిళలు, బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ డెస్క్ ప్రాధాన్యతను వివరించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 మరియు సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. చిన్నతనం నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, పోలీసుల విధులు మరియు ప్రజల భద్రతలో పోలీసుల పాత్రపై అవగాహన పెరగడంతో పాటు పోలీసు శాఖపై నమ్మకం, గౌరవం మరింత పెరుగుతుందని ఎస్ఐ భూమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, సీఐ నరేష్,పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా ఎన్. నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



మోమిన్ పేట అక్టోబర్ 27 ప్రజాదర్బార్.మోమిన్ పేట మండల పరిధిలోని చిమలదరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉత్తమ గ్రామపంచాయతీ జాతీయ అవార్డు గ్రహీత, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్. నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మోమిన్ పేట సమీపంలోని బీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలకు వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు నరసింహారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మోమిన్ పేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దబ్బాని వెంకట్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను సందడిగా నిర్వహించారు.నరసింహారెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

మోమిన్‌పేట మండలంలో డీఆర్డీఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన

- వీబీజీ రాంజీ పనులు, పింఛన్ల వెరిఫికేషన్, జల సంరక్షణ పనుల పరిశీలన



మోమిన్‌పేట అక్టోబర్ 27 ప్రజాదర్బార్.మోమిన్‌పేట మండల పరిధిలోని చక్రంపల్లి, దేవరంపల్లి, రాళ్లగుడిపల్లి, కేసారం, సైదల్‌పూర్ గ్రామాల్లో డీఆర్డీఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయిహా పర్యటన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపడుతున్న వివిజీ రాంజీ పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే పింఛన్ల వెరిఫికేషన్, జల సంరక్షణ పనులు, ఎలినినో ప్రభావానికి సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారగ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల వెరిఫికేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జల సంరక్షణ పనుల అమలు తీరును పరిశీలిస్తూ, నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ పర్యటనలో ఎంపీడీఓ సృజన సాహిత్య,ఏపీఓ శంకర్,ఎపియం మధు,హా పాల్గొని గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలను డీఆర్డీఓకు వివరించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నీటి పొదుపు పై అవగాహన కార్యక్రమం

- నీటి పొదుపు ఆవశ్యకతపై కరపత్రాలు ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్పల్లి /జగిత్యాల/ అక్టోబర్ 27 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్పల్లి లోని వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం రోజున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పొదుపు ఆవశ్యకతను తెలియ జేస్తూ రూపొందించిన స్టిక్కర్లు, కరపత్రాలను మెట్పల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాది ఆవిష్కరించారు.నీరు జీవనాధారమని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు స్టిక్కర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్, వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి అధ్యక్షుడు కొండూరి రాజేష్, కార్యదర్శి గుండె శివకుమార్, కోశాధికారి కోటగిరి సంతోష్, కోట సతీష్, పుల్లూరి సనత్, మహాజన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో 'ఆత్మ' ఆధ్వర్యంలో ఆర్.పి.ఎల్ శిక్షణా కార్యక్రమం





మహాదేవపూర్, ప్రజాదర్బార్, అక్టోబర్ 27,మహాదేవపూర్ రైతు వేదికలో ఈరోజు 'ఆత్మ' ప్రాజెక్టు సౌజన్యంతో వ్యవసాయ రైతుల కోసం "ఆర్.పి.ఎల్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు మహదేవపూర్ మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి మహాదేవపూర్ ఏ.డీ.ఏ ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు దిశానిర్దేశం చేశారు. వచ్చే యాసంగి సీజన్‌లో ఎల్నినో ప్రభావం గురించి రైతులను అప్రమత్తం చేశారు. వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ముఖ్యంగా కూరగాయల సాగు నూనె గింజల పంటల లాభదాయకమైన విధానాలను సూచించారు.ఇదే కార్యక్రమంలో భాగంగా,తెగుళ్ల నివారణ కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం రాయితీపై (సబ్సిడీతో) 'సూడో మోనాస్ ఫ్లోరోసెన్స్'ను పంపిణీ చేశారు...అనంతరం వరి పొలంలో క్షేత్ర సందర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలొ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ మండల వ్యవసాయ అధికారిణి శ్రీజ మహాదేవపూర్ క్లస్టర్ సర్పంచ్లు వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, రచన,రాంబాబు,శరత్ డీలర్లు, మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



దండేపల్లి,అక్టోబర్ 27 (ప్రజా దర్బార్) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు – పార్ట్ 2 పంపిణీని బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి మంత్రి రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు.?ఈ సందర్భంగా ఎంఈఓ మంత్రి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, శ్రద్ధగా చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలను వెంటనే ఎంఆర్సీ నుంచి తీసుకెళ్లాలని సూచించారు.? ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ సమన్వయకర్త నగేష్, సీఆర్పీలు ఇప్ప సురేందర్,ఉగ్గే రమేష్, గరిగే నరసయ్య, రాజ్ మహమ్మద్, శ్రావణ్, పోషన్నలతో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన గాంధారి మండల క్రీడ పోటీల ఎంపికలు..



గాంధారి అక్టోబర్ 26(ప్రజా దర్బార్) ఎల్లారెడ్డి జోనల్ పోటీలకు వెళ్లే గాంధారి మండల క్రీడా జట్లను ఎంపిక చేసినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు 14,17 సంవత్సరాల విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ వాలీబాల్ ఖో ఖో క్రీడాంశంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆదేశానుసారంగా క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేట్ సంగం లో నిర్వహించారు. పోటీలను ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి జీవితంలో మంచి స్థానంలో స్థిరపడచ్చు అన్నారు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ పోటీల్లో గాంధారి పెట్ సంఘం, పోతంగల్ గండిపేట్, చెర్మల్,మండల క్రీడాకారులు పాల్గొన్నారు

దివ్యాంగులకు మండల స్థాయి ఆటల పోటీలు



గాంధారి అక్టోబర్ 27 ప్రజా దర్బార్)మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 45 మంది వివిధ కేటగిరీలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలలో ఆనందంగా పాల్గొన్నారు. వీరికి రన్నింగ్, షార్ట్ ఫుట్, మ్యూజికల్ చైర్, వ్యాసరచన మరియు పాటల పోటీలను నిర్వహించడం జరిగింది. భవిత కేంద్రంలో అందించే ప్రత్యేక విద్యతోపాటు నరాల బనహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు ప్రతివారము రెండు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. పాఠశాలలో అందించే సౌకర్యాలను మరియు ఆటల పోటీలను వినియోగించి మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో బహుమతులు గెలుపొందాలని కొత్తంగల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగారావు తెలిపారు. వివిధ గ్రామంలోని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడే మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత సాయికి ఎదుగుతారని గండివేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు.

70 ఏళ్ల హ్యాండ్లూమ్ హౌస్ ప్రస్థానంలో తొలిసారి తెలంగాణకు ప్రాధాన్యం

మునుగోడు అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)భారతీయ చేనేత చరిత్రలో తెలంగాణకు ఒక ప్రత్యేక గుర్తింపు లభించింది. దేశవ్యాప్తంగా చేనేత కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ప్రతిష్ఠాత్మక సంస్థ లిఆల్ ఇండియా హ్యాండ్లూమ్ ఫ్యాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (హ్యాండ్లూమ్ హౌస్)లి ప్రస్థానంలో ఏడు దశాబ్దాల తర్వాత తెలంగాణకు తొలిసారిగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ప్రాతినిధ్యం లభించింది. గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు లికర్నాటి వజ్రమ్మలి ఏకగ్రీవంగా డైరెక్టర్‌గా ఎన్నికై ఈ చారిత్రాత్మక ఘనతను సాధించారు. ఇది కేవలం ఒక పదవిని సాధించిన విజయం మాత్రమే కాదు. దశాబ్దాలుగా జాతీయ స్థాయి చేనేత నిర్ణయాధికార వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణకు లభించిన గుర్తింపు. తొలిసారిగా జాతీయ స్థాయి ఎన్నికల బరిలోకి దిగిన ఒక మహిళ మూడు కీలక విజయాలను వరుసగా సాధించి, ఢిల్లీ వేదికపై తెలంగాణ జెండాను ఎగురవేయడం విశేషం.

1955లో మొదలైన ప్రస్థానం.. తెలంగాణకు మాత్రం అందని అవకాశం

1955లో భారతీయ చేనేత కళాకారుల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలనే దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లివద్మశ్రీ మచాని సోమప్పలి హ్యాండ్లూమ్ హౌస్‌ను స్థాపించారు. ఈ మహత్తర ప్రయత్నానికి తమిళనాడుకు చెందిన లిపద్మశ్రీ ఎం.పి. నాచ్చిముత్తు ముదలియార్,లి ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి చెందిన లిరహమతుల్లా అన్సారీలి సహకరించారు. 1957లో మచాని సోమప్ప సంస్థ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 1960వ దశకంలో రహమతుల్లా అన్సారీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి సుమారు 50 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. దేశంలోని వివిధ ప్రాంతాల చేనేత కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించాలనే లక్ష్యంతో ఏర్పడిన ఈ సంస్థ ఏడు దశాబ్దాల చరిత్రలో అనేక రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించింది. అయితే తెలంగాణ ప్రాంతానికి మాత్రం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్థాయిలో అవకాశం దక్కలేదనే అంశం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. సంస్థలో తెలంగాణ నుంచి జనరల్ బాడీ సభ్యులు ఎన్నికవుతున్నప్పటికీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యే అవకాశం ఇంతకాలం లభించలేదు. ఇలాంటి నేపథ్యంలో కర్నాటి వజ్రమ్మ విజయం తెలంగాణ చేనేత రంగానికి చారిత్రాత్మక మలుపుగా నిలిచింది. గట్టుప్పల్ నుంచి ఢిల్లీ వరకు.. వ్యూహాత్మక అడుగులతో విజయయాత్ర

కర్నాటి వజ్రమ్మ విజయం వెనుక కేవలం అదృష్టం మాత్రమే లేదు. సహకార రంగంలో అవసరమైన ఎన్నికల ప్రక్రియను అర్థం చేసుకోవడం, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం, జాతీయ స్థాయిలో మద్దతును కూడగట్టడం వంటి అంశాలు కీలకంగా నిలిచాయి. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా పోటీ చేయాలంటే ముందుగా సంస్థలో జనరల్ బాడీ సభ్యురాలిగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోనే తొలి దశలో విజయం సాధించడం ఆమెకు కీలకమైన సవాలు. ఆ ఎన్నిక ఉత్కంఠభరితంగా సాగినప్పటికీ, అనుభవజ్ఞులైన ప్రత్యర్థులను అధిగమించి ఆమె జనరల్ బాడీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ ప్రయాణంలో ఆమె భర్త, ఆప్కో మాజీ డైరెక్టర్ కర్నాటి వెంకటేశం అనుభవం, విస్తృత పరిచయాలు, సహకార రంగంపై అవగాహన, ఎన్నికల వ్యూహాలు ఉపయోగపడ్డాయి. గట్టుప్పల్ సహకార సంఘం అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన దశ నుంచి ఢిల్లీ ఎన్నికల వరకు ప్రతి అడుగులోనూ వ్యూహాత్మకంగా ముందుకు సాగడం ఈ విజయపరంపరలో ప్రధాన అంశంగా కనిపిస్తుంది. జనరల్ బాడీ సభ్యత్వం, జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడం, చివరకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఏకగ్రీవ ఎన్నిక కావడం.. ఇలా వరుసగా మూడు విజయాలను సాధించడం కర్నాటి వజ్రమ్మ రాజకీయ, సహకార రంగాల్లో తొలిసారి అడుగుపెట్టిన వ్యక్తిగా విశేషంగా నిలిచేలా చేసింది.

కేరళ, బీహార్, ఉత్తరప్రదేశ్ సభ్యుల మద్దతు.. జాతీయ స్థాయిలో సమన్వయం

కర్నాటి వజ్రమ్మ అభ్యర్థిత్వానికి కేరళతో పాటు బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన సభ్యులు మద్దతు తెలిపారు. ఒక రాష్ట్రానికి చెందిన అభ్యర్థి జాతీయ స్థాయి సహకార సంస్థలో ఎన్నిక కావాలంటే సొంత ప్రాంతపు మద్దతుతోపాటు ఇతర రాష్ట్రాల ప్రతినిధులతోనూ సమన్వయం అవసరం. ఈ నేపథ్యంలో వజ్రమ్మకు లభించిన మద్దతు ఆమె విజయానికి కీలకమైన బలంగా నిలిచింది. చివరకు ఆమె ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, చేనేత రంగానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రతినిధుల మధ్య తెలంగాణకు గుర్తింపు లభించిందనే సంకేతాన్ని ఇచ్చింది. దేశంలోని 23 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఢిల్లీలో ఆమెను అభినందించడం ఈ విజయానికి లభించిన ప్రాధాన్యాన్ని చాటిచెప్పింది. హ్యాండ్లూమ్ హౌస్ చైర్మన్ లిరాహుల్‌లి కూడా ఆమె ఎన్నిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

మహిళా నాయకత్వానికి గుర్తింపు.. తెలంగాణ ఆత్మగౌరవానికి మైలురాయి

చేనేత రంగం అనగానే మగ్గంపై పనిచేసే కళాకారులు, కుటుంబాల శ్రమ, తరతరాలుగా కొనసాగుతున్న వృత్తి సంప్రదాయాలు గుర్తుకొస్తాయి. ఈ రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనప్పటికీ, జాతీయ స్థాయిలో నిర్ణయాలు తీసుకునే సంస్థల్లో వారికి అవకాశాలు లభించడం అంత సులభం కాదు.అలాంటి పరిస్థితుల్లో గట్టుప్పల్ వంటి ప్రాంతం నుంచి వచ్చిన కర్నాటి వజ్రమ్మ జాతీయ స్థాయి సంస్థ బోర్డులో స్థానం సంపాదించడం మహిళా నాయకత్వానికి ప్రోత్సాహకర పరిణామం. గ్రామీణ సహకార సంఘం నుంచి జాతీయ స్థాయి నిర్ణయాధికార వేదిక వరకు ఆమె చేరుకోవడం ఇతర మహిళా నాయకులకు కూడా స్ఫూర్తినిచ్చే అంశం. ఈ విజయంతో తెలంగాణ చేనేత రంగానికి సంబంధించిన సమస్యలు, అవసరాలు, మార్కెటింగ్ అవకాశాలు జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశం ఏర్పడింది. అయితే ఆ అవకాశాన్ని ఫలితాలుగా మార్చడానికి నిరంతర కృషి, సంస్థలో చురుకైన భాగస్వామ్యం, రాష్ట్రంలోని చేనేత సంఘాలతో సమన్వయం అవసరం.హ్యాండ్లూమ్ హౌస్ ప్రాధాన్యం కేవలం ఒక సహకార సంస్థకే పరిమితం కాదు. చేనేత కళాకారులు తయారుచేసిన వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, వివిధ ప్రాంతాల ఉత్పత్తులను వినియోగదారులకు చేరవేయడం, సంస్థాగత కొనుగోళ్ల ద్వారా మార్కెట్‌ను విస్తరించడం వంటి అంశాల్లో ఈ సంస్థకు చారిత్రక పాత్ర ఉంది. దేశవ్యాప్తంగా హ్యాండ్లూమ్ హౌస్‌కు 14 షోరూమ్‌లు ఉన్నాయి. గతంలో లిసింగపూర్, మలేషియాలి వంటి దేశాల్లోనూ షోరూమ్‌లు నిర్వహించిన చరిత్ర ఉంది. రైల్వేలు, ఇతర ప్రభుత్వ లేదా సంస్థాగత కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లలో పాల్గొనడం ద్వారా కూడా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించే సామర్థ్యం ఈ సంస్థకు ఉంది. ఇలాంటి సంస్థలో తెలంగాణకు ఇప్పుడు ప్రాతినిధ్యం లభించడం రాష్ట్రంలోని చేనేత ఉత్పత్తులకు కొత్త అవకాశాలను తెరుస్తుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, వరంగల్ తదితర ప్రాంతాల చేనేత సంప్రదాయాలకు జాతీయ స్థాయిలో విస్తృత మార్కెట్ కల్పించే దిశగా ఈ ప్రాతినిధ్యం ఉపయోగపడవచ్చు.అయితే బోర్డులో ప్రాతినిధ్యం లభించడమే మార్కెట్ విస్తరణకు హామీ కాదు. తెలంగాణ ఉత్పత్తులకు ప్రాధాన్యం కల్పించేలా కొనుగోలు విధానాలు, ప్రదర్శనలు, షోరూమ్‌లలో ప్రత్యేక స్థానం, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఎగుమతుల అవకాశాలపై కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది.కర్నాటి వజ్రమ్మ సాధించిన విజయం చరిత్రలో నిలిచిపోతుంది. కానీ ఆమె బాధ్యతలు ఇప్పుడు మరింత పెరిగాయి. తెలంగాణకు తొలి ప్రాతినిధ్యం లభించిందనే ఆనందాన్ని చేనేత కళాకారులకు ప్రత్యక్ష ప్రయోజనాలుగా మార్చడం ఆమె ముందున్న ప్రధాన కర్తవ్యం.తెలంగాణ చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న మార్కెటింగ్ సమస్యలు, నిల్వల్లో పేరుకుపోయే ఉత్పత్తులు, మధ్యవర్తులపై ఆధారపడాల్సిన పరిస్థితులు, ముడిసరుకుల ధరలు, కళాకారులకు గిట్టుబాటు ధర వంటి అంశాలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావాలి. అదేవిధంగా తెలంగాణ చేనేత ఉత్పత్తులకు హ్యాండ్లూమ్ హౌస్ షోరూమ్‌లలో ప్రాధాన్యం కల్పించడం, రాష్ట్రంలోని సహకార సంఘాలను సంస్థ కొనుగోలు వ్యవస్థతో అనుసంధానించడం, జాతీయ ప్రదర్శనల్లో తెలంగాణ ఉత్పత్తులకు అవకాశాలు పెంచడం వంటి చర్యలు తీసుకుంటే ఆమె ఎన్నికకు మరింత అర్థం చేకూరుతుంది. వజ్రమ్మ నాయకత్వంలో తెలంగాణ చేనేత కళాకారులకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెరుగుతాయని చేనేత వర్గాలు ఆశిస్తున్నాయి. ఈ ఆశలను కార్యరూపంలోకి తీసుకురావడమే ఆమె విజయానికి నిజమైన కొలమానం కానుంది.

పార్టీలకతీతంగా అభినందనలు

కర్నాటి వజ్రమ్మ విజయంపై ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, చేనేత సంఘాల నాయకులు అభినందనలు తెలియజేస్తున్నారు. తెలంగాణకు ఏడు దశాబ్దాల తర్వాత జాతీయ స్థాయి బోర్డులో స్థానం లభించడం రాష్ట్ర చేనేత రంగానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయం ఒక వ్యక్తి సాధించిన పదవికి మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ చేనేత కళాకారుల ప్రతిభకు, సహకార రంగంలో వారి భాగస్వామ్యానికి గుర్తింపుగా మారాలన్నది అందరి ఆకాంక్ష. 1955లో మచాని సోమప్ప ప్రారంభించిన హ్యాండ్లూమ్ హౌస్ ప్రస్థానం దేశవ్యాప్తంగా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలనే ఆశయంతో మొదలైంది. ఆ సంస్థ ఏడు దశాబ్దాల ప్రయాణంలో తెలంగాణకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్థాయిలో ప్రాతినిధ్యం లభించకపోవడం ఒక లోటుగా మిగిలింది. ఆ లోటును తొలిసారిగా పూడ్చిన వ్యక్తిగా కర్నాటి వజ్రమ్మ పేరు ఇప్పుడు చేనేత చరిత్రలో నిలిచిపోనుంది. గట్టుప్పల్ నుంచి ఢిల్లీ వరకు ఆమె సాగించిన ప్రయాణం గ్రామీణ మహిళా నాయకత్వానికి గుర్తింపు తీసుకొచ్చింది. తెలంగాణకు జాతీయ వేదికపై స్థానం కల్పించింది. లిపదు దశాబ్దాల నిరీక్షణకు తెరదించి, తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో కొత్త ఆశలు కల్పించిన కర్నాటి వజ్రమ్మ విజయం.. ఒక ఎన్నిక మాత్రమే కాదు, తెలంగాణ చేనేత చరిత్రలో ఒక కొత్త అధ్యాయంలి

ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలి

- గ్రామీణాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి - స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

- తెలంగాణ రాష్ట్ర సీఈఓ దివ్య దేవరాజన్

తిర్యాణి, ప్రజా దర్బార్ 27ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సీఈఓ దివ్య దేవరాజన్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా, స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం తిర్యాణి మండలంలోని కొలంగూడ, గుడిపేట గ్రామాల్లో ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అభివృద్ధి, జీవనోపాధి కార్యక్రమాలను పరిశీలించారు.గుడిపేటలో సౌర విద్యుత్‌తో వ్యవసాయ మోటార్ల నిర్వహణ విధానాన్ని పరిశీలించిన సీఈఓ సోలార్ విద్యుత్ వినియోగంతో రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలన్నారు. అదే గ్రామంలో కోళ్ల పెంపకం కార్యక్రమాన్ని పరిశీలించారు. పౌల్ట్రీ పెంపకం గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న



వనరులను సద్వినియోగం చేసుకుంటూ జీవనోపాధి మార్గాలను మెరుగుపరచుకునేలా సహకరించాలన్నారు. అనంతరం మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. సంఘాల సభ్యులకు వివిధ ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని దివ్య దేవరాజన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ మందా మకరంద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బి. దత్తారావు, సంబంధిత శాఖల అధికారులు, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవిత ప్రయాణంలో జీవిత భాగస్వామ్యమే నిజమైన తోడు

- కవి,లెక్చరర్ : ఉమాశేషారావు వైద్య

దోమకొండ అక్టోబర్ 27, (ప్రజా దర్బార్)జీవిత ప్రయాణంలో జీవిత భాగస్వామే నిజమైన తోడు.జీవితం ప్రారంభంలో పిల్లల అల్లరులు, బంధువు ల రాక పోకలు, స్నేహితుల సందడితో ఇల్లు ఆనందోత్సాహాలతో కళ కళలాడు తుంది. కాలం గడిచేకొద్దీ పిల్లలు పెరిగి పెద్దవారై తమ జీవితాల్లో స్థిరపడతారు. బంధువులు, స్నేహితులు కూడా ఎవరి పనుల్లో వారు నిమగ్నమవు తారు. ఒకప్పుడు సందడి గా ఉన్న ఇల్లు క్రమంగా నిశ్శబ్దంగా మారుతుం ది. అలాంటి సమయంలో ఒకరి ఆరోగ్యాన్ని మరొకరు పట్టించుకుంటూ,మందులు గుర్తుచేస్తూ, ఒంటరి తనంలో తోడుగా నిలిచేది జీవిత భాగస్వామే. ఇదే దాంపత్య బంధంలోని అసలైన గొప్ప దనం. ప్రేమను ఇప్పుడే పంచుకుందాం మనసులోని మాటలను రేపటికి వాయిదా వేయకుండా ఈరోజే మాట్లాడుకుందాం. కలిసి నవ్వుకుందాం. మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుందాం. చిన్న చిన్న మనస్పర్థలను పక్క నపెట్టి, ఒకరినొకరు క్షమించుకుంటూ ముందుకు సాగుదాం. వయసు పెరిగేకొద్దీ ఆరోగ్యం తగ్గవచ్చు. శరీరంలో బలం క్షీణించవచ్చు. అలాంటి సమయంలో ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, నేనున్నాను నీకు తోడుగా ఉంటాను" అని భరోసా ఇవ్వడ మే నిజమైన ప్రేమ.సేవలోనే ప్రేమకు అసలైన అర్థం ప్రేమ అంటే మధురమైన మాటలు చెప్పడం మాత్రమే కాదు. అనారోగ్యంగా ఉన్నప్పుడు మందులు అందించడం, బాధలో ఉన్నప్పుడు ఓదార్చడం, అవసరమైనప్పుడు సేవ చేయడం కూడా ప్రేమే. ఒకరి సుఖ



దుఃఖా లను మరొకరు పంచుకుంటూ, పరస్పర గౌరవంతో జీవించడమే ఆదర్శ దాంపత్యం. పిల్లలు తమ జీవితాల్లో స్థిరపడిన తర్వాత, ఇద్దరూ కలిసి పాతజ్ఞాపకా లను గుర్తుచేసుకుంటూ గడిపే క్షణాలే నిజమైన సంపద. డబ్బు, ఆస్తులు, హోదాలు జీవితంలో ముఖ్య మైనవే అయినా, మనసుకు అండగా నిలిచే జీవిత భాగస్వామి అనుబంధం వెల కట్టలేనిది. చిన్న విజ్ఞప్తి మీ జీవిత భాగస్వామిని గౌరవించండి. ప్రేమను మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చూపిం చండి. కలిసి గడపడానికి సమయం కేటాయించండి. కోపాలు,అహం కారాలకు దూరంగా ఉంటూ ఒకరికొకరు. అండగా నిలవండి. జీవిత ప్రయాణంలో ఎన్నో బంధాలు మనకు తోడుగా ఉంటాయి. అయితే ప్రతి దశలో మన ఆనందాలను పంచుకుంటూ, కష్టాల్లో ధైర్యం చెబు తూ, ఒంటరితనంలో తోడుగా నిలిచే జీవిత భాగస్వామి అనుబంధం అమూల్యమైనది. చివరకు మిగిలేది మనిద్దర మే.. ఆ అనుబంధాన్ని ప్రేమతో పదిలపరుచు కుందాం.

కామారెడ్డి జిల్లాలో అంగన్‌వాడీ టీచర్ల ఆందోళన బాట..

ఎఫ్‌ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 27, ప్రజా దర్బార్ ప్రతినిధి : తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ ఉ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, నూతన విద్యా విధానంపై ప్రభుత్వ నిర్ణయాలను వ్యతి రేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు బి. ఇందిరా కామారెడ్డి, సుజాత ప్రాజెక్టు అధ్యక్షురాలు నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జ్యోతి, సుధారాణి, శోభ, సుజాత, రాజమణి, విజయ, సునీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫేస్ క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఎఫ్‌ఆర్ఎస్ వల్ల లబ్ధిదారులకు పౌష్టికాహారం అందడంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యలు, ఓటీపీ రాకపోవడం, సెల్‌ఫోన్లు మొరాయించడం వంటి కారణాలతో పేదలకు అందాల్సిన పౌష్టికాహారంలో కోత పడుతోందని వాపోయారు.ప్రధాన డిమాండ్లు:ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి. విద్యా బోధనా బాధ్యతను అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కే పూర్తిస్థాయిలో అప్పగించాలి.విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా చెల్లించాలి.ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు.ఐసీడీఎస్‌కు సంబంధం లేని బిఎల్ఓ, తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఆన్‌లైన్ యాప్ ఉండేలా తక్షణ నిర్ణయం



తీసుకోవాలి.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు కంప్యూటర్/లాప్‌టాప్/టాబ్ లేదా నెట్‌వర్క్‌తో కూడిన మొబైల్ ఫోన్‌ను ఉచితంగా అందించడంతో పాటు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం తగిన డబ్బులు చెల్లించాలి.సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం ఆధార్ ధృవీకరణతో సంబంధం లేకుండా లబ్ధిదారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.కనీస వేతనం, పెన్షన్, సామాజిక భద్రత మరియు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్

నల్లగొండ అక్టోబర్ 27 (ప్రజాదర్బార్) ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, ఇరిగేషన్ అధికారులు, భూసేకరణ అధికారులతో భూసేకరణ ప్రక్రియ, ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.2026 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు మంజూరైన భూసేకరణ నిధులను అర్హులైన లబ్ధిదారులకు చెల్లించిన అనంతరం సంబంధిత భూముల రికార్డుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని , భూసేకరణకు సంబంధించి అవార్డులను త్వరగా జారీ చేసి, ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు ల కోసం భూములు కోల్పోయిన లబ్ధిదారులకు సంబంధించి అవసరమైన లేఅవుట్లను సిద్ధం చేసి, వాటి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సేకరించిన భూముల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయడం తోపాటు, ఆయా కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర



మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు.భూసేకరణకు సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పెండింగ్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా సేకరించిన ప్రతి గుంట భూమి ప్రజోపయోగానికి వచ్చేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, హాజరయ్యారు.

ముసుగోడులో ఓటరు జాబితాను పరిశీలించిన దేవసేన

మునుగోడు అక్టోబర్ 27 (ప్రజా దర్బార్) ఓటర్ జాబితా జిల్లా పరిశీరకురాలు కళాశాల మరియు సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన మంగళవారం మునుగోడులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 171 వ పోలింగ్ కేంద్రాన్ని నందర్శించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడి సిబ్బంది నిర్వహిస్తున్న ప్రక్రియను సమీక్షించారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకతతో సవరణలు



చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ప్రజల నుండి వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత కీలకమని కచ్చితంగా ఓటరు జాబితా తయారీకి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

దండేపల్లి,అక్టోబర్ 27(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన పంచర్ల పోషయ్య వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 5 లక్షల ఎల్ఓసీని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అందజేశారు. ?ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ... నిరుపేదల ఆరోగ్యం, సంక్షేమానికి తమ ప్రభుత్వం, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్కరి వైద్యం ఆగకూడదనే ఉద్దేశంతో తక్షణమే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసీ మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. పోషయ్య త్వరగా కోలుకుని ఆయురారోగ్యాలతో ఇంటికి తిరిగిరావాలని ఆకాంక్షించారు.



మొరంపల్లి బంజర అఖిలభారత యాదవ మహాసభ గ్రామ, యూత్ కమిటీలు ఎన్నిక

- గ్రామ అధ్యక్షుడిగా బాసిబోయిన సాంబశివరావు
- యూత్ అధ్యక్షుడిగా కలికినేని గోపాలకృష్ణ



బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ అక్టోబర్ 27 అఖిలభారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో సోమవారం సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం అధ్యక్షతన నూతన గ్రామ కమిటీ, మండల యూత్ అధ్యక్షులు చేతుల శ్రీనివాసరావు అధ్యక్షతన యూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా చేతుల వెంకటరత్నం, గౌరవ సలహాదారుడిగా బండారి సోమయ్య, అధ్యక్షుడిగా బాసిబోయిన సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా పాండవుల వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడిగా బండారి సందీప్, కార్యదర్శిగా ఎర్ర గొర్ల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా బాసిబోయిన తిరపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాండవుల శీను, కోశాధికారిగా రామబిక్షం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్ర గొర్రెల ముత్తయ్య, జువ్వది నరేష్, కామసాని వెంకటేశ్వర్లు, ఎర్ర గొర్ల వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా కలికినేని గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చేతుల రాజేష్, ఉపాధ్యక్షుడిగా తట్టుకోల సారయ్య, సహాయ కార్యదర్శిగా బండారి శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా బాసిబోయిన సాయికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎర్ర గొర్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చేతుల సాయినాథ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చేతుల సంకేత్, ఆర్పినేని మధు, ఏనుముల నరసింహారావు, ఏనుముల సత్యనారాయణలను ఎంపిక చేశారు.నూతన కమిటీలు సంఘ ఐక్యతకు, యాదవ సామాజిక వర్గ అభివృద్ధికి, యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడానికి కృషి చేయాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బూరం శ్రీనివాసరావు,గల్లా నాగభూషయ్య, చేతుల వీర్రాజు, గొడపర్తి రాంబాబు , మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాసిపోయిన గంగరాజు,

ట్రాక్టర్ ప్రమాదంలో 25 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు.

నలుగురి పరిస్థితి విషమం..

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు డిమాండ్



ప్రజా దర్బార్ చింతకాని అక్టోబర్ 27....(ప్రతినిధి) పత్తి తీత పనులు ముగించుకుని ట్రాక్టర్‌లో స్వగ్రామానికి తిరిగి వస్తున్న వ్యవసాయ కూలీలు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన చింతకాని మండలంలో ఆందోళన కలిగించింది. ఈ ప్రమాదంలో మొత్తం 25 మంది కూలీలు గాయపడగా, వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు, మరో 15 మందికి బలమైన గాయాలైనట్లు తెలిసింది. క్షతగాత్రులందరికీ తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. చింతకాని మండలం నాగులవంచ సమీపంలో పత్తి తీత పనులకు వెళ్లిన తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు, పని ముగించుకుని అదే ట్రాక్టర్‌లో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా తిమ్మినేనిపాలెం గ్రామ సరిహద్దుల్లో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో పలువురు మహిళా కూలీలతో పాటు ఇతర కూలీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

క్షతగాత్రులకు పరామర్శ ప్రమాద విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేద, దళిత కుటుంబాలకు చెందిన వ్యవసాయ కూలీలు ప్రమాదంలో గాయపడిన



నేపథ్యంలో వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులను కోరారు. ప్రభుత్వం ఆదుకోవాలి ప్రమాదంలో గాయపడిన కూలీల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. మధిర ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ క్షతగాత్రులను పరామర్శించి, వారికి అవసరమైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయో లేదో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. పరామర్శించిన వారు తిమ్మినేనిపాలెం ఉపసర్పంచ్ కూచిపూడి బుజ్జిబాబు, కూచిపూడి నరేష్, బద్రి ఖాసీం, ఆళ్ల శ్రీనివాసరావు, కంచుమర్తి నరేష్‌బాబు, కొమ్ము రాంబాబు, నాదెండ్ల వెంకటేష్, నాదెండ్ల శ్రీను, కొమ్ము ఫరీద్, కొమ్ము రవి తదితరులు క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారిలో కొమ్ము నిర్మల, నాదెండ్ల వెంకమ్మ, నాదెండ్ల భారతమ్మ, నాదెండ్ల రమాదేవి, కొమ్ము ఎంకమ్మ, మర్రి గోవిందమ్మ, నాదెండ్ల మరియమ్మ, తుడుం మరియమ్మ, కొమ్ము వెంకటేశ్వర్లు, మర్రి తెరిసా తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థిని ఏదో ఒక క్రీడలో
నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్



జనగామ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్)విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో పీఎం శ్రీ పాఠశాలలు – విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జఔచీ (ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు) 2026-27 ఆటలు, క్రీడా పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, ఆటలు, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనసులో ఆందోళనలు, బాధలు ఉన్నప్పుడు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం పొందవచ్చని, ఆటలు, క్రీడలు ఆడటం ద్వారా ఉత్సాహంగా, సానుకూల దృక్పథంతో పనులు చేయగలుగుతారని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. చిన్న వయసు నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వారి కృషి ఫలితంగానే జనగామ జిల్లా విద్యా రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3,000 మంది విద్యార్థులు అదనంగా చేరడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా, క్రీడా సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా చెస్ ఆడటం వల్ల ఆలోచనా సామర్థ్యం, గణిత నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మెరుగుపడతాయని వివరించారు. టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు ఏకాగ్రత, వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో పారా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు ఉంటాయని వెల్లడించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా, కనీసం ఒక క్రీడలోనైనా నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలని కోరారు. చదువుకు ఇచ్చే ప్రాధాన్యతతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, సమానత్వ భావన, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఇవి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమంలో విద్యార్థులు ఇండోర్, అవుట్ డోర్ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని, తమలోని ప్రతిభను వెలికితీయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకుని, క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, ఎస్జీఎఫ్ కార్యదర్శి గోర్ సింగ్, సీఎంఓ యాదగిరి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో
క్రీడా పరికరాల పరిశీలన:జిల్లా కలెక్టర్



జనగామ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్) క్రీడాకారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, క్రీడా పరికరాలను సరైన విధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు.మంగళవారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, అక్కడి ఇండోర్ స్టేడియంలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలు, పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా బ్యాడ్మింటన్ కోర్టు, జిమ్‌లోని పరికరాలు, డంబెల్స్, తదితర క్రీడా సామగ్రిని పరిశీలించి, వాటి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్టేడియంలో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని సూచించారు. పాడైపోయిన తలుపు స్థానంలో కొత్త తలుపును ఏర్పాటు చేయాలని, స్టేడియంలో ఉన్న క్రీడా పరికరాలన్నింటినీ క్రమపద్ధతిలో సరిగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, ఇండోర్ స్టేడియాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, క్రీడా పరికరాల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, స్టేడియంలో సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, ఎస్జీఎఫ్ కార్యదర్శి గోర్ సింగ్, సీఎంఓ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల నమోదు క్తె గ్రామాలను సందర్శించిన
బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల అక్టోబర్ 27 ప్రజా దర్బార్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల నమోదు నమోదు వేగవం తం చేయుటకు చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండలంలో దేవరపల్లి కుదునూరు ఆర్.కొత్తగూడెం, దానవాయి పేట,కలివేరు,తెగడ,రాళ్ల గూడెం గ్రామాలను సందర్శించామని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఎమ్మెల్సీ పట్టభద్రుల నమోదు వేగవంతం చేయాలని గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటరలను పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసి పాత ఓటర్ లిస్ట్ అందజేసి ఆ గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు ఫామ్ 18 ని ఇచ్చి వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని కోరా రు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది కావు న ఈ ఓటు ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలియ జేయాలని తెలియజేసారు అనంతరం పార్టీ నాయకులతో 2023 లో డిగ్రీ పాస్ అయిన మీ గ్రామం లో ఉన్న ప్రతీ ఒక్కరిని కలిసి ఓటు నమోదు చేయిం చాలని 9 రోజులు మాత్రమే గడువు ఉంది నవంబర్ 6 వరకు మాత్రమే ఆ తర్వాత ఓటు నమోదు చేసే అవ కాశం ఉండదని ఈ 9 రోజులు నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని కోఆర్డినేటర్ లకు తెలియ జేసారు.

చేనేత సహకార సంఘం లో కార్మికుల ఇండ్ల స్థలాల ను కబ్జా చేసి అప్పుల ఊబిలోకి నెట్టేసిన గత పాలకులు



గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా దర్బార్)లి: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన రాజోలి చేనేత సహకార సంఘం ఒకప్పుడు రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ గా ఉంటూ ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న సంస్థ..! నేడు గత పాలకవర్గాల పుణ్యమా అంటూ.. అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతుంది." కంచే చేను మేసిన "చందంగా సంస్థను కాపాడాల్సిన గత పాలకవర్గాలు.. చేనేత సహకార సంఘమే మన చేతిలో ఉంది కదా మనల్ని ఎవరు అడిగేది అంటూ వడ్డీ లేదని గత పాలకవర్గాలు వారు వారి కుటుంబీకులకు బంధువులకు ఇష్టమొచ్చినట్లు వేల రూపాయల నుంచి లక్షల కొలిది అప్పు ఇచ్చి నేడు సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టేశారని చేనేత సహకార సంఘం కార్మికులు ఆరోపిస్తున్నారు. సంస్థ నుండి అప్పులు తీసుకున్నారే కానీ తిరిగి సంస్థకు చెల్లించిన పాపాన పోలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మొన్న చేనేత సహకార సంఘం ఎన్నికలలో ఓడిపోయిన పాలకవర్గాలు మేము ఏమైనా తక్కువనా అంటూ జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని మచ్చిక చేసుకుని, అధికారి చేతివాటంతో.. చేనేత వీవర్స్ కాలనీలో నిరుపేద చేనేత కార్మికుల కోసం కేటాయించిన మిగులు ఇండ్ల స్థలాలను గుట్టుగా కబ్జా చేసి , వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించు కొన్నట్లు చేనేత కార్మికులు వాపోయారు. కార్మికుల ఇండ్ల స్థలాలను మరియు సంస్థ యొక్క ప్రాపర్టీని కాపాడాల్సిన పాలకవర్గాలు స్వతహాగా వారే మింగేయడం ఎంతవరకు న్యాయం అంటూ చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదలే చేనేత సహకార సంఘం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతుంటే పైపెచ్చు పాలకవర్గాలు ఎవరి వాటా వారికోసం అంటూ ప్లాట్లను మింగేయడం ఎంతవరకు న్యాయం అంటూ.. కార్మికులు గుసగుస లాడుతున్నారు. చేనేత కార్మికుల కోసం కేటాయిం చిన మిగులు ఇండ్ల స్థలాలను కబ్జా చేసిన వారిని గుర్తించి, వారికి సహకరించిన జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని విచారణ చేసి దోషులుగా గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజోలి చేనేత సహకార సంఘం నిరుపేద కార్మికులు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నారు..

జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపికైన పల్లవికి
జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆర్థిక సహాయం

- బాలిక ఎంపిక హర్షణీయం.. క్రీడాకారులను ప్రోత్సహిస్తాం - ఎస్పీ నరసింహ ఐపీఎస్



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పల్లవిని ప్రోత్సహిస్తూ సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ తరపున జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పల్లవికి నగదు సహాయం అందించి అభినందించారు. కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పల్లవి 17 సంవత్సరాల బాలికల క్రికెట్ జట్టుకు తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపికైంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పల్లవి ఇటీవల నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ తరపున ఆర్థిక సహాయం అందించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. పల్లవి జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని, సూర్యాపేట జిల్లాకు, శిక్షణనిచ్చిన కోచ్‌లకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ చూపే యువతను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పల్లవి కృషి, పట్టుదలకు నిదర్శనమని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కోచ్ లు ఉన్నారు.

బాణాసంచా విక్రయాలకు
తాత్కాలిక అనుమతుల కోసం
నవంబర్ 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి:
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 27 ప్రజాదర్బార్ రానున్న దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు కోరే వారు, అవసరమైన ధ్రువపత్రాలతో కూడిన పూర్తి దరఖాస్తులను నవంబర్ 2వ తేదీలోపు సంబంధిత డీఎస్పీ కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పత్రిక ప్రకటనలు తెలిపారు.దరఖాస్తుతో పాటు అగ్నిమాపక శాఖ జారీ చేసిన నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్ ఓసి)స్థల యజమాని లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి నుంచి పొందిన అనుమతి పత్రం, జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, గతంలో లైసెన్స్ పొందినట్లయితే దాని ప్రతిని జతచేయాలని సూచించారు. అవసర మైన చోట్ల పక్క స్థలాల యజమానుల అనుమతి పత్రాలు, విక్రయ కేంద్రానికి సంబంధించిన బ్లూప్రింట్ (సైట్ ప్లాన్)ను కూడా సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా,ప్రభుత్వ ఖజానాకు నిర్ణీత రుసుము చెల్లించినట్లు ధ్రువీకరించే బ్యాంకు చలాన్‌ను దరఖాస్తు తో పాటు జతచేయాలని పేర్కొన్నారు.సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణం గా సంబంధిత డీఎస్పీ స్థాయి అధికారులు అనుమ తులు జారీ చేస్తారని ఎస్పీ తెలిపారు.అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేపడితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

రక్తదానంతో ప్రాణదానం

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరం



ఇల్లందకుంట అక్టోబర్ 27 (ప్రజాదర్బార్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఇల్లందకుంట మండలానికి చెందిన పలువురు పాల్గొని రక్తదానం చేశారు. సామాజిక సేవలో భాగంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను పోలీసులు అభినందించారు. ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ రక్తదానం విలువైనదని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న రోగులకు రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని తెలిపారు.

ఎన్హెచ్ఎం ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి

- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్



ములుగు, అక్టోబర్ 27(ప్రజాదర్బార్): రాష్ట్రవ్యాప్తంగా ఎన్హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ములుగు జిల్లాలో గత 15 రోజులుగా కొనసాగుతున్న సమ్మె శిబిరానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా సెక్రటరీ జీవన్, జాయింట్ సెక్రటరీలు దుర్గారావు, రాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 21 ఏళ్లుగా సూర్యుడు తెల్లవారింది మొదలు అస్తమించే వరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి అనారోగ్య సమస్యలు తీరుస్తూ సేవలందిస్తున్న ఎన్హెచ్ఎం ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్లను తీర్చడంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ ఆదేశానుసారం డిమాండ్లు నెరవేరే వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి, కిరణ్, తిరుపతి,డాక్టర్ ప్రణీత్,విజయ్, వెంకటేష్, మల్లికార్జున్,స్వప్న, మానస, దీప్తి, కవిత,రాహుల్, ఝాన్సీ, సౌమ్య, నిఖిల్, రజిని, భవ్య, లోకప్రియ, సుభాషిని,గంగాధర్, రోజా, జ్యోతి, దీపిక, దివ్య, సతీష్, రవీందర్,తిరుపతిరెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రదీప్,రమణి, వాణి, అలివేలు,అనూష, హమీద, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ములుగు,అక్టోబర్ 27(ప్రజాదర్బార్): ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లోఈనాడు దినపత్రిక చిత్రలేఖన పోటీ నిర్వహించారు.వర్షపు నీటి సంరక్షణ – పొదుపుగా వాడే మార్గాలు అనే అంశంపై 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు తమ సృజనాత్మకత, కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇందులో 9వ తరగతి విద్యార్థినులు శ్రీ తన్వితా ప్రథమ, నందితలహరి ద్వితీయ, అక్షయ తృతీయ బహుమతులు సాధించగా ప్రిన్సిపాల్ మహమ్మద్ ముజీబ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని, చదువుతో పాటు సాంస్కృతిక, కళా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఛలో జవహర్ నగర్ పాదయాత్రకు అపూర్వ స్పందన భారీగా తరలివచ్చిన ప్రజలు, బీజేపీ శ్రేణులు.



కుత్బుల్లాపూర్. అక్టోబర్ 27. ప్రజాదర్బార్. జవహర్ నగర్ డంపింగ్ యార్డును తరలించాలనే ప్రజల డిమాండ్‌కు మద్దతుగా, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో జవహర్ నగర్ పాదయాత్ర విజయవంతంగా ప్రారంభమైంది మంగళవారం ఉదయం 9 గంటలకు ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో ప్రజలు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు బిజెపి జిల్లా నాయకులు డివిజన్ నాయకులు తో కలిసి పాల్గొన్న చింతల్ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజా సదానంద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌ల నిర్వహణ

-సెలవులు రద్దు.. అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదు

జనగామ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజా దర్బార్) బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుఫాను ప్రభావంతో జిల్లాకు అక్టోబర్ 28, 29 తేదీలలో ఎల్లో అలర్ట్ జారీ అయిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఈ మేరకు విపత్తు నిర్వహణకు సంబంధించి ముందస్తు జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో అక్టోబర్ 27వ తేదీ ఉదయం 6 గంటల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు 24 గంటల పాటు జిల్లా ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. కంట్రోల్ రూమ్ నోడల్ అధికారిగా సి-6 సెక్షన్ సూపరింటెండెంట్ వ్యవహరించనుండగా, మొత్తం బాధ్యతను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) పర్యవేక్షిస్తారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08716-1077 అందుబాటులో ఉంటుంది. అదే విధంగా ప్రతి తహశీల్దార్ కార్యాలయంలోనూ మండల స్థాయి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, టీజీఎన్‌పీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారులు, వైద్యాధికారులు, వ్యవసాయాధికారులు, గ్రామ పాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అక్టోబర్ 27 నుంచి 31వ తేదీ వరకు మంజూరైన అన్ని రకాల సెలవులను రద్దు చేశారు. కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఏ అధికారి కూడా తమ హెడ్‌క్వార్టర్స్‌ను విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు.



జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లలో ప్రస్తుత నీటి నిల్వల వివరాలను అక్టోబర్ 27వ తేదీ నాటికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఎఫ్‌టీఎల్ స్థాయిలో (లేదా) అంతకంటే ఎక్కువ నీరు ఉన్న ప్రతి చెరువు వద్ద లస్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లను 24 గంటల పాటు కావలాగా ఉంచాలి. చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, మండల కేంద్రాల్లో ఇసుక బస్తాలు, ఖాళీ గోనె సంచులు, ఎర్త్ మూవింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న కాజ్‌వేలు, వంతెనల వద్ద అక్టోబర్ 27వ తేదీ నాటికి బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాజ్‌వేలపై నుంచి నీరు ప్రవహిస్తున్నప్పుడు ఇరువైపులా ట్రాఫిక్‌ను వెంటనే నిలిపివేసి, పోలీసులతో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందిని పహారాగా ఉంచాలి. నీటి లోతుతో సంబంధం లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను కాజ్‌వేలు దాటేందుకు అనుమతించరాదని స్పష్టం చేశారు. టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు ప్రతి విద్యుత్ సెక్షన్ పరిధిలో అవసరమైన విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలి. నీట మునిగిన ప్రాంతాలు, కాలనీలలో విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపివేయాలి. భారీ వర్షాల సమయంలో ప్రాణనష్టం జరగకుండా తెగిపడిన విద్యుత్ తీగలు, వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలను వర్షం నుంచి రక్షించేందుకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. ధాన్యం బస్తాలను నేలపై కాకుండా ప్లాట్‌ఫారమ్‌లపై నిల్వ చేయాలి. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం రవాణాను అక్టోబర్ 27వ తేదీ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించిన పాఠశాలలు, హాస్టళ్లలో తరగతులు నిర్వహించరాదు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యార్థులను బయటకు పంపడం, వాగులు, కాజ్‌వేలు దాటించడం చేయకూడదు. వర్షపాత పరిస్థితులను సమీక్షించి, అక్టోబర్ 28వ తేదీ ఉదయం పాఠశాలల సెలవులపై కలెక్టర్ తగిన నిర్ణయం తీసుకుంటారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పాము కాటు నివారణకు అవసరమైన మందులు, క్లోరిన్ బిళ్లలు అందుబాటులో ఉంచి వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలి. మండల కేంద్రాల్లో 108 అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలి. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటిని క్లోరినేషన్ చేసి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలి. ఉప్పొంగి ప్రవహించే వాగులు, కాలువలు, కాజ్‌వేలను దాటవద్దని ప్రజలకు చాటింపు ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలి. వర్షం సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని సూచించాలి. చేపల వేటకు వెళ్లడం, బట్టలు ఉతకడం వంటి పనుల కోసం చెరువుల వద్దకు వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై విపత్తు నిర్వహణ చట్టం-2005 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

సుశీ క్యాంప్ కార్మికుల బోనస్ సమస్య పరిష్కారం

- కార్మికుల పక్షాన చొరవ చూపిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు-

విధులు బహిష్కరించి కార్మికుల నిరసన.. మేనేజ్‌మెంట్‌తో చర్చించి సమస్య పరిష్కారం

సత్తుపల్లి, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్): దసరా పండుగ బోనస్ అందక నిరసనకు దిగిన సత్తుపల్లి సింగరేణి సుశీ క్యాంప్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్య పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు చొరవ చూపారు. కార్మికుల ఆవేదనను గుర్తించి మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరపడంతో బోనస్ సమస్య పరిష్కారమైంది. దీంతో కార్మికులు తిరిగి విధుల్లో చేరి సంతోషం వ్యక్తం చేశారు. దసరా పండుగ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్‌తో పాటు కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5,500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించింది. అయితే సత్తుపల్లి సుశీ క్యాంపులో పనిచేస్తున్న సుమారు 2,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ నగదు జమ కాకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తమకు రావాల్సిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.

కార్మికుల సమస్యపై స్పందించిన కోటేశ్వరరావు

కార్మికుల నిరసన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ సూచన మేరకు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాలనుసారం ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్‌తో కలిసి సుశీ క్యాంపుకు చేరుకున్నారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగరేణి ఉత్పత్తికి ఆటంకం కలగకుండా, అదే సమయంలో కార్మికులకు న్యాయం జరిగేలా మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరిపారు. బోనస్ చెల్లింపులో ఎదురైన



సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు. వారి కృషితో సమస్య పరిష్కారం కావడంతో కార్మికులు తిరిగి విధులకు హాజరయ్యారు.

కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

ఈ సందర్భంగా తమ సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, డా. జనక్ ప్రసాద్, కోటేశ్వరరావు, సముద్రాల సుధాకర్‌లకు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారం, డా. జనక్ ప్రసాద్ కృషి, మార్గదర్శకత్వంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా ఎప్పుడైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, ఉత్పత్తి పురోగతికి సహకరిస్తూనే కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు నరసింహారావు, సుశీ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటికి ముందస్తు చర్యలు:కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 27(ప్రజాదర్బార్): ఎల్నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు అన్ని ఆవాసాల్లో తాగునీటి వసతులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నవంబర్ రెండో వారంలోగా మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చేతిపంపులు, మోటార్ల మరమ్మతులు, లీకేజీల అరికట్టడం, ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత, బ్లీచింగ్ వినియోగం, నల్లా కనెక్షన్ల పరిశీలన చేయాలన్నారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన ఆవాసాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఉపాధి పనుల్లో కూలీల భాగస్వామ్యం పెంచాలని, ఇందిరమ్మ ఇళ్లకు పనిదినాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులు ఉదయం నుంచే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నిర్దేశిత గడువుల్లో లక్ష్యాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, డీఆర్డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ సునీత, ఈఈలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటు చోరీని అడ్డుకుందాం

-ఓటు బచావో -- దేశ్ బచావో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-

ఏఐసీసీ పరిశీలకులు రంగరాజన్ మోహన్ కుమారమంగళం

వికారాబాద్ జిల్లాప్రతినిధి, అక్టోబర్27(ప్రజాదర్బార్) బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతుందని,దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఏఐసీసీ పరిశీలకులు రంగరాజన్ మోహన్ కుమారమంగళం అన్నారు. ఓటు బచావో -- దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు రంగరాజన్ మోహన్ కుమారమంగళం, ఎమ్మెల్యేలు టి. రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ అఫ్సర్ యూసుఫ్ జాహీ పాల్గొన్నారు. ఈ నందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఓటు హక్కును కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ "ఓటు బచావో -- దేశ్ బచావో" కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.అక్టోబర్ నెల చివరి నుంచి నవంబర్ 25వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి, ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ను అడ్డుపెట్టుకొని ఓట్లను తొలగించేందుకు పునుకుందని చెప్పారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు,



నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్, సర్ కన్వీనర్లు కరణం పురుషోత్తం రావు,కో ఆర్డినేటర్ మల్లేష్ యాదవ్,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు అనంత్ రెడ్డి, ఆనందం, నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు నర్సింలు, కిషన్ నాయక్, రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అమీర్, మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు,ల్ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ విస్తృత తనిఖీలు నిర్వహించాలి: డిసిపి శ్రీధర్ ఐపీఎస్



అల్వాల్, అక్టోబర్ 27 (ప్రజాదర్బార్) : శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు విస్తృత తనిఖీలు నిర్వహించాలని డిసిపి శ్రీధర్ ఐపీఎస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులు, నమోదైన కేసుల వివరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ఏసీపీ రమేష్, అల్వాల్ సీఐ ప్రశాంత్, డీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు చంద్రశేఖర్, దేవేందర్, గీత, హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఖానాపూర్, అక్టోబర్ 27 (ప్రజా దర్బార్) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తునికి మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com